



ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 191 మంగళవారం 19-08-2025 పేజీలు : 8 వెల :3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily,
Should be filled in Guntur Courts Only

## మరో యుద్ధం జరగొచ్చు... అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక!

- ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ సలహాదారు యాహ్యా రహీమ్ సఫావీ హెచ్చరిక
- బలహీనంగా ఉంటే ఈ ప్రపంచంలో నలిగిపోతామని వ్యాఖ్య
- క్షిపణి, డ్రోన్, సైబర్ దాడుల సామర్థ్యం పెంచుకోవాల్సి ఉందని వెల్లడి

2లో



## రామంతాపూర్ ఘటనలో ఆరుకు చేరిన మృతులు



**హైదరాబాద్:** రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుల ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. కృష్ణాష్టమి సందర్భంగా ఆదివారం రాత్రి రామంతాపూర్‌లోని గోకులేనగర్‌లో ఆదివారం రాత్రి రథయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగలడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతించెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతున్న గణేశ్ అనే వ్యక్తి పరిస్థితి విషమించడంతో మరణించారు. దీంతో మృతుల సంఖ్య ఆరుకు పెరిగింది. మిగిలిన ముగ్గురి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఘటనా స్థలంలోనే కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి (35), రుద్రవికాస్ (39), రాజేంద్రరెడ్డి (45) మరణించారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం

మిగితా 2లో

# ఢిల్లీలో మంత్రి లోకేశ్...



- ఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీతో మంత్రి లోకేష్ భేటీ
- విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పలు ప్రతిపాదనలు
- విజయవాడ, విశాఖల్లో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ల నిర్మాణంపై చర్చ
- కుప్పం-హొసూరు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుమతులు కోరిన మంత్రి
- రాష్ట్రవ్యాప్తంగా పలు కీలక రహదారుల విస్తరణకు వినతి
- భూసేకరణ వేగవంతం చేస్తామని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ

## ఏపీ రోడ్ల అభివృద్ధిపై గడ్కరీకి కీలక ప్రతిపాదనలు

**విజయవాడ :** విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు-మచిలీపట్నం నడుమ 6లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. లోకేశ్ నేడు ఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడతూ... ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు-మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్-అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్-65 కీలక పాత్ర పోషిస్తుందని, ఇప్పటికే మంజూరైన హైదరాబాద్-గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. "ఎన్ హెచ్-16 వెంట విశాఖపట్నంలో 20 కి.మీ.లు, విజయవాడలో 14.7 కి.మీ.ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్ లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైంది. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఏఐ, రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగింది.

2



## ముంబైలో కుండపోత వర్షం..

### కిందికి దిగలేక గాల్లోనే చక్కర్లు కొట్టిన విమానాలు!

- భారీ వర్షాలతో ముంబై అతలాకుతలం.. విమానాలు, రైళ్లు ఆలస్యం
- ల్యాండింగ్‌కు వీల్లేక గాల్లోనే చక్కర్లు కొట్టిన 9 విమానాలు లోతట్టు ప్రాంతాలు జలమయం, భారీగా ట్రాఫిక్ జామ్
- ఆగస్టు 19 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- స్కూళ్లు, కాలేజీలకు హాఫ్ డే సెలవు ప్రకటించిన బీఎంసీ

2లో




## అమెజాన్‌లో ఉద్యోగాల జాతర... 1.5 లక్షల మందికి ఛాన్స్

- పండగ సీజన్ కోసం అమెజాన్ భారీ నియామకాలు దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా తాత్కాలిక ఉద్యోగాలు
- హైదరాబాద్ సహా 400 నగరాల్లో అవకాశాలు
- మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత
- ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, ముందస్తు జీతం సౌకర్యం
- ఫుల్‌ఫిల్‌మెంట్, డెలివరీ విభాగాల్లో ఉద్యోగాలు


2లో

## నరేంద్ర మోదీతో శుభాంశు శుక్లా భేటీ... ప్రధానికి వ్యోమగామి అపురూప కానుక

- ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన వ్యోమగామి శుభాంశు శుక్లా
- అంతరిక్షంలోకి తీసుకెళ్లిన జాతీయ జెండాను ప్రధానికి బహూకరణ
- తన యాత్ర అనుభవాలను, ప్రయోగాల వివరాలను పంచుకున్న శుక్లా
- వ్యోమగామిని అభినందించిన ప్రధాని మోదీ
- పార్లమెంటులోనూ శుభాన్షు శుక్లాపై ప్రశంసల వర్షం




## ఇవేం పాసులు



2లో

- ఉస్మానియా వర్సిటీ స్నాతకోత్సవం..
- తూతూ మంతంగా మీడియా పాసులు పార్కింగ్ స్టిక్కర్‌తో కూడిన ఆహ్వానపత్రం
- మండిపడుతున్న మీడియా ప్రతినిధులు ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదంటూ ఆవేదన



## ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా.. కారణమిదే!

- ముంబై జీఎస్‌బీ సేవా మండల్ గణేశుడికి రూ. 474.46 కోట్ల భారీ బీమా
- గతేడాదితో పోలిస్తే భారీగా పెరిగిన ఇన్సూరెన్స్ కవరేజీ
- విపరీతంగా పెరిగిన బంగారం, వెండి ధరలే ప్రధాన కారణం
- స్వామివారికి 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాలు సిబ్బంది, వాలంటీర్ల కోసమే రూ. 375 కోట్ల వ్యక్తిగత ప్రమాద బీమా
- భక్తులు, మండపం రక్షణకు మరో రూ. 30 కోట్ల కవరేజీ

2లో

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక



# ఢిల్లీలో మంత్రి లోకేశ్...

ఏపీలో రీజనల్ కనెక్టివిటీ, డెవలప్ మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు -ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్ హెచ్ 544డి, కాకినాడ పోర్టు-ఎన్ హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాలి" అని గడ్కరీని కోరారు. బెంగుళూరు-చెన్నై (ఎన్ఇ-7) రహదారికి డైరక్టర్ కనెక్టవిటీ కోసం కుప్పం-హోసూరు - బెంగుళూరు నడుమ 56 కి.మీ.ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేశ్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు.
రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్రం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

**కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి: నిర్మలా సీతారామన్‌కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మంత్రి లోకేశ్ భేటీ
మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్
ఏపీకి ఆర్థిక సాయంపై కేంద్రానికి కృతజ్ఞతలు
రాష్ట్రంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివరణ
ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తోసోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.
రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహకారానికి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని, ప్రభుత్వ ప్రాధాన్యతలను నిర్మలా సీతారామన్‌కు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తలపెట్టిన కొత్త ప్రాజెక్టులకు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా లోకేశ్ ఆమెను కోరారు.
రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నారా లోకేశ్ ఇవాళ ఢిల్లీ పర్యటనలో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన కేంద్రమంత్రులు జై శంకర్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీలను కలిసి రాష్ట్ర ప్రాజెక్టులపై కీలక ప్రతిపాదనలు చేశారు.

# మరో యుద్ధం జరగొచ్చు... అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక!

మధ్యప్రాచ్యంలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో ఎప్పుడైనా మరో యుద్ధం సంభవించవచ్చని ఇరాన్ సంచలన హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీకి అత్యంత కీలకమైన సైనిక సలహాదారు యాహ్యా రహీమ్ సఫావీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే తమ దేశంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.స్థానిక మీడియాతో మాట్లాడుతూ, ఇరాన్ ప్రస్తుతం శాంతియుత పరిస్థితుల్లో లేదని, యుద్ధ వాతావరణంలోనే ఉందని సఫావీ స్పష్టం చేశారు. "మేము శాంతి ఒప్పందంలో లేము, యుద్ధ స్థితిలో ఉన్నాము. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో మాకు ఎలాంటి ఒప్పందం లేదు. మరో యుద్ధం జరగవచ్చు, ఆ తర్వాత బహుశా యుద్ధాలు ఉండకపోవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రపంచంలో బలహీనంగా ఉన్న దేశాలు నలిగిపోతాయని, అందుకే ఇరాన్ తనను తాను బలోపేతం చేసుకోవాలని ఆయన అన్నారు. రక్షణ, దాడితో పాటు దౌత్య, మీడియా, క్షిపణి, డ్రోన్, సైబర్ రంగాల్లోనూ ఇరాన్ శక్తివంతంగా మారాలని సూచించారు. "మేము సైనికులుగా అత్యంత దారుణమైన పరిస్థితులను ఊహించే ప్రణాళికలు సిద్ధం చేస్తాం" అని యాహ్యా రహీమ్ సఫావీ తెలిపారు. ఈ వేసవిలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల తర్వాత ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. జూన్‌లో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు టెహ్రాన్‌లోని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండ్ సెంటర్లు, ఇతర స్థావరాలపై దాడులు చేశాయి. ఈ దాడులతో ఇరాన్ క్షిపణి, అణు కార్యక్రమాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. తమ దేశాన్ని నాశనం చేయాలనుకుంటున్న ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణి ముప్పును తొలగించేందుకే ఈ ఆపరేషన్ ప్రారంభించామని ఆయన అన్నారు. అదే సమయంలో, 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో జూన్‌లో ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లలో ఉన్న మూడు ప్రధాన అణు కేంద్రాలపై దాడులు చేసినట్లు అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ కూడా ధృవీకరించింది. తాజాగా ఇరాన్ చేస్తున్న హెచ్చరికలతో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ భయాలు నెలకొన్నాయి.

# ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా.. కారణమిదే!

**ముంబై :** దేశంలోనే అత్యంత సంపన్న గణేష్ మండలిగా పేరుగాంచిన ముంబై కింగ్స్ సర్కిల్‌లోని జీఎస్‌బీ సేవా మండల్, ఈ ఏడాది గణేష్ చతుర్థి ఉత్సవాల కోసం భారీ బీమా చేయించింది. ఈ సంవత్సరం ఏకంగా రూ. 474.46 కోట్ల విలువైన బీమా పాలసీని తీసుకోవడం విశేషం. గత ఏడాది ఈ మొత్తం రూ. 400 కోట్లుగా ఉండగా, ఈసారి గణనీయంగా పెరిగింది.

**బంగారం ధరలే కారణం**

ఈ బీమా కవరేజీ ఇంత పెద్ద మొత్తంలో పెరగడానికి ప్రధాన కారణం బంగారం, వెండి ఆభరణాల విలువ పెరగడమేనని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరించే 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాల విలువ అధికంగా ఉంది. గత సంవత్సరం 10 గ్రాముల బంగారం ధర రూ. 77,000 ఉండగా, ప్రస్తుతం అది రూ. 1,02,000కి చేరింది. ఈ కారణంగానే కేవలం ఆభరణాల రక్షణ కోసం తీసుకున్న 'ఆల్-రిస్క్' పాలసీ విలువ గత ఏడాది రూ. 43 కోట్ల నుంచి ఈసారి రూ. 67 కోట్లకు పెరిగింది.

**విభాగాల వారీగా బీమా వివరాలు**

ఈ మొత్తం రూ. 474.46 కోట్ల పాలసీలో అధికభాగం వాలంటీర్లు, పూజారులు, వంట సిబ్బంది, భద్రతా సిబ్బంది వంటి వారి వ్యక్తిగత ప్రమాద బీమా కోసమే కేటాయించారు. దీని విలువ రూ. 375 కోట్లుగా ఉంది. మండపానికి వచ్చే భక్తులు, పండల్, ఇతర నిర్మాణాల రక్షణ కోసం ప్రజా బాధ్యత (పబ్లిక్ లయబిలిటీ) కింద **రూ. 30 కోట్ల కవరేజీని తీసుకున్నారు.**
అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కోసం తీసుకున్న బీమా విలువలో మార్పు లేదు.
ఇది గత సంవత్సరం మాదిరిగానే రూ. 2 కోట్లుగా ఉంది.
అదనంగా, ఉత్సవాలు జరిగే ప్రాంగణం కోసం మరో రూ. 43 లక్షల పాలసీని కూడా తీసుకున్నట్లు న్యూ ఇండియా అస్యూరెన్స్ సంస్థ వెల్లడించింది.

# ఇవేం పాసులు

**ఉస్మానియా యూనివర్సిటీ:** రెండేండ్ల విరామం అనంతరం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవ నిర్వహణ అధికారుల నిర్వాకంతో అభాసుపాలవుతున్నది. ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ ముఖ్య అతిథిగా, చాన్స్‌లర్ హొదాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు మీడియా ప్రతినిధుల పాసుల జారీని తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. కేవలం పార్కింగ్ స్టిక్కర్‌తో కూడిన చిన్న ఆహ్వానపత్రాన్ని అందజేసి.. చేతులు దులుపుకొంటున్నారు. దీనిపై మీడియా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గవర్నర్, ఇస్రో చైర్మన్ వంటి ప్రముఖుల సెక్యూరిటీ ఈ ఆహ్వానపత్రాలతో లోనికి వెళ్తే అనుమతిస్తారో లేదో అని మదనపడుతున్నారు. అధికారుల వైఖరిపై మండిపడుతున్నారు.

**మొదటి నుంచీ మీడియాపై వివక్ష..**

ప్రస్తుత వీసీ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాకు దూరంగా ఉంటున్నారు. సాధారణంగా టీజీ సీపీజీఈటీ, టీజీ సెట్, డిగ్రీ పరీక్షా ఫలితాలు, దూరవిద్య ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల సమయాల్లో విలేకరుల సమావేశాలు నిర్వహించి, ఇతర విషయాలు సైతం ముచ్చటించడం పరిపాటి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన వీసీ.. బాధ్యతలు స్వీకరించి పది నెలలు గడిచినా.. ఒక్కసారి కూడా మీడియా ముందుకు రాలేదు. సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక ప్రసంగ కార్యక్రమాన్ని నిర్వహించినా.. ఆ వివరాలను సైతం కేవలం పత్రికా ప్రకటన రూపంలో విడుదల చేశారు. మీడియాకు మరీ మొహం చాటేయడం ఎందుకు అనుకున్నారో ఏమోకానీ స్నాతకోత్సవ వివరాలు వెల్లడించేందుకు మాత్రం బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం వివరాలను గ్రూప్‌లో వెల్లడించిన అధికారులు.. ప్రత్యేకంగా ఈ మెసేజ్‌ను వేరే వాట్సాప్ గ్రూపలలో పంపించకూడదని నిబంధన విధించడంతో పాటు కేవలం స్నాతకోత్సవ వివరాలు మాత్రమే వీసీ వెల్లడిస్తారని ప్రత్యేకంగా సెలవిచ్చారు. మీడియా సమావేశంలో కూడా ఎవరైనా ప్రతినిధులు ప్రశ్నించాలనుకుంటే కేవలం స్నాతకోత్సవానికి సంబంధించిన ప్రశ్నలే అడగాలని షరతు విధించారు.

# రెండు హత్యలు

**కూకట్‌పల్లిలో బాలిక.. నాగారంలో వ్యక్తి హత్య**

**నగరంలో శాంతి భద్రతలు రోజురోజుకూ దిగజారుతున్నాయి. వరుసగా జరుగుతున్న ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. తాజాగా సోమవారం ఒకేరోజు వేర్వేరు చోట్ల ఇద్దరు హత్యకు గురికావడం భయాందోళనకు గురిచేస్తున్నది. కూకట్‌పల్లిలో పట్టపగలే ఇంట్లోకి చొరబడిన ఆగంతకులు బాలికను అత్యంత దారుణంగా హత్య చేయగా, నాగారంలో రిహాబిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తిని చంపేశారు.**

**మూసాపేట, ఆగస్టు 18 :** పట్టపగలు ఇంట్లోకి చొరబడి గుర్తుతెలియని వ్యక్తులు పన్నెండేండ్ల బాలికను దారుణంగా పొడిచి చంపారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న ఈ బాలికను క్రూరంగా చంపాల్సిన అవసరం ఎవరికొచ్చింది, దొంగలా? తెలిసిన వారా? అనే విషయంపై దర్యాప్తు సాగుతున్నది. ఘటన స్థలంలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో హంతకులు ఈజీగా అక్కడి నుంచి తప్పించుకుపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంగీత్‌నగర్‌లో జరిగిన ఈ ధారుణ ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ముక్తక్యాసరం ప్రాంతానికి చెందిన రేణుక, కృష్ణ దంపతులు కూకట్‌పల్లిలోని సంగీత్‌నగర్‌లో నివాసముంటున్నారు. గత రెండేండ్లుగా అక్కడ ఓ అపార్టుమెంట్‌లోని పెంట్‌హౌస్‌లో కిరాయికి ఉంటున్నారు. రేణుక ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుండగా, కృష్ణ బైక్‌మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కూతురు సహస్ర(12), కొడుకు సద్విన్ ఇద్దరు పిల్లలు. సహస్ర కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్నది. సోమవారం ఉదయం 9 గంటలకు సద్విన్‌ను స్కూల్‌కు పంపి దంపతులిద్దరు తమ విధులకు వెళ్లారు. సహస్ర స్కూల్‌కు సెలవు కావడంతో ఇంట్లోనే ఒంటరిగా ఉంది.
మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కుమారుడికి లాంచ్ బాక్స్ తీసుకెళ్లేందుకు కృష్ణ ఇంటికి వచ్చాడు. ఇంటి తలుపులు తెరిచేసరికి బెడ్రూంలో బెడ్‌పై పొట్టపై. ఛాతిపై కత్తి పోట్లతో బాలిక విగత జీవిగా పడి ఉండటాన్ని గమనించాడు. వెంటనే కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న తల్లి రేణుక ఇంటికి వద్దకు చేరుకొని కూతురి దారుణ హత్యను చూసి సొమ్మసిల్లి పడిపోయింది. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సీసీ కెమెరాలు పనిచేయడం లేదని గుర్తించారు. డాగ్‌స్కాడ్, క్లూస్‌టీమ్‌తో ఆధారాలను సేకరించారు. బాలిక ఒంటిపై మూడు కత్తిపోట్లు ఉన్న పోలీసులు గుర్తించారు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలిని బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, సీఐ వెంకట సుబ్బారావులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు.

**ఎవరు హంతకులు?**

ఇంట్లో పెంట్‌హౌస్‌లో బాలిక ఒంటరిగా ఉన్నదనే విషయం ఎవరికి తెలుసు? దొంగ తనానికి వచ్చిన వాళ్లు ఇంట్లో ఉండే సామగ్రిని అపహరిస్తారు..కానీ.. ఇక్కడ ఇంట్లో చోరీ జరుగలేదని ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు. కేవలం బాలిక ఒంటరిగా ఉందనే విషయాన్ని తెలుసుకున్న వాళ్లే ఈ దారుణానికి ఒడిగట్టారని పోలీసులు బావిస్తున్నారు. సీసీ కెమెరాలు ఇంటి వద్ద పనిచేయడం లేదని పోలీసులు గుర్తించారు. అంటే సీసీ కెమెరాలు పనిచేయడం లేదనే విషయం అక్కడ ఉండే తెలిసిన వారికే అవగాహన ఉండే అవకాశాలున్నాయని పోలీసులు భావిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలలో గొడవలు, పాత పగలు, వివాహేతర సంబంధాలతోనే ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతుంటాయి.
ఆగంతకులు బాలికపై అఘాయిత్యానికి యత్నించడం దానికి బాలిక అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఆ విషయం బయటకు చెబుతుందని హత్యచేశారా? ఆయా కోణాలలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగానే మృతురాలి కుటుంబ సభ్యుల నేపథ్యాన్ని పోలీసులు ఆరా తీస్తున్నారు. దాంతో పాటు తరుచు ఎవరు అక్కడికి వచ్చిపోతుంటారు. ఆ అపార్టుమెంట్‌లో ఉన్న వారు, ఇంటి యజమాని, ఆ అపార్టుమెంట్ వద్దకు వచ్చిపోయే వారి వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. పెంట్‌హౌస్‌లో ఉండే వారి గూర్చి చుట్టూ పక్కల వారికి ఎక్కువ తెలిసి అవకాశాలు తక్కువ. అయితే పక్కాగా సమాచారం ఉన్న వారే ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని పోలీసులు అనుమానిస్తూ ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. ఇదిలాఉండగా తండ్రిపై కూడా అనుమానాలు వ్యక్తం కావడంతో ఆయన ఆరోపణలు ఖండించారు.

**ఒంటరిని చూసి చంపారు: తల్లి, రేణుక**

నా కూతురు కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్నది. సోమవారం స్కూల్ లేకపోవడంతో ఇంట్లో ఒంటరిగా ఉంది. మేం ఇంట్లో లేనప్పుడు గతంలోనూ బాలిక ఒక్కతే ఉండేది. పాపను ఒంటరిగా చూసి చంపారు..పాపను చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలి. నా కొడుకు స్కూల్ నుంచి బాక్స్ తీసుకురాలేదని స్కూల్ నుంచి ఫోన్ రావడంతో, బాక్స్ తీసుకోవడానికి నా భర్త ఇంటికి వచ్చి చూడడంతో పాప రక్తమడుగుల్లో పడి ఉంది. మాకు ఎవరితోనూ విభేదాలు లేవు.

**మా పాప భయపడదు: తండ్రి, కృష్ణ**

నాకు ఒక్కతే కూతురు నా మీద ఎందుకు అనుమానం వస్తుంది. నా కూతురిని నేను ఎందుకు చంపుతాను. ఎంత అన్యాయం నా పాను ఇంత దారుణంగా చంపారు. హంతకులను చంపితేనే మాకు మనశాంతిగా ఉంటుంది. మా పాప భయపడదు. ఒక్కతే అయినా ఇంట్లో ఉంటుంది, ఇంత దారుణంగా చంపాడు వాడు మనిషికాదు.

**నాగారంలోనూ.. కీసర:** నాగారంలోని జ్యోతి రిహాబిలిటేషన్‌లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కీసర సీఐ ఆంజనేయులు కథనం ప్రకారం.. వినాయక్‌నగర్‌లో నివాసముండే కృష్ణ మద్యానికి బానిసయ్యాడు. దీంతో అతడి కుటుంబసభ్యులు నాగారం ఎస్వీనగర్‌లో ఉండే జ్యోతి రిహాబిటేషన్ సెంటర్‌లో చేర్పించారు. కాగా, తాను ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నానని, తొందరలోనే ఇంటికొస్తానని కృష్ణ తన భార్యతో చెప్పాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం సెంటర్ యజమాని భాను అనే వ్యక్తి కృష్ణ కుమార్తెకు ఫోన్ చేసి 'మీ తండ్రి చనిపోయాడ'ని సమాచారం ఇచ్చాడు. హుటాహుటిన ఘటన స్థలానికి కుటుంబీకులు చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. కాగా, ఈ ఘటనపై విచారణ జరిపినప్పుడు అక్కడి పేషంట్లు కృష్ణను రిహాబిలిటేషన్ సెంటర్ నిర్వాహకుడు ఖయ్యూం దారుణంగా కొట్టాడని వెల్లడించారు. కృష్ణను కొట్టిన ఖయ్యూం పరారైనట్లు తెలిసింది. సెంటర్‌లో ఉన్న రోగులను ప్రతిరోజూ ఖయ్యూం కొడుతారని మిగతా రోగులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు.

## అమెజాన్‌లో ఉద్యోగాల జాతర...
# 1.5 లక్షల మందికి ఛాన్స్

ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ఇండియా, రాబోయే పండగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా భారీగా తాత్కాలిక ఉద్యోగాలను సృష్టించింది. పెరిగిన డిమాండ్‌ను తట్టుకోవడానికి ఏకంగా 1.5 లక్షలకు పైగా సీజనల్ ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయం పండగ సమయంలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వేలాది మందికి శుభవార్తగా నిలిచింది. దేశంలోని 400 నగరాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, పూణె, లక్నో, కొచ్చి వంటి ప్రధాన నగరాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టింగ్ కేంద్రాలు, లాస్ట్-మైల్ డెలివరీ స్టేషన్లలో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఈ అవకాశాలలో వేలాది మంది మహిళలతో పాటు 2,000 మందికి పైగా దివ్యాంగులకు కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లు అమెజాన్ పేర్కొంది. ఇప్పటికే చాలా మంది కొత్త సిబ్బంది విధుల్లో చేరినట్లు స్పష్టం చేసింది. ఈ విషయంపై అమెజాన్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అభినవ్ సింగ్ మాట్లాడుతూ, "పండగ సీజన్ ముగిసిన తర్వాత కూడా చాలా మంది మాతో తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది తిరిగి మాతో పనిచేయడానికి వస్తుండటం సంతోషంగా ఉంది. మా ఉద్యోగుల భద్రత, శ్రేయస్సుకు మేము అత్యంత ప్రాధాన్యత ఇస్తాం" అని వివరించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం పలు చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ తెలిపింది. డెలివరీ సిబ్బంది విశ్రాంతి కోసం దేశవ్యాప్తంగా 'ఆశ్రయ్' రెస్ట్ సెంటర్ల సంఖ్యను 100కి పెంచినట్లు పేర్కొంది. అలాగే, 80,000 మంది డెలివరీ అసోసియేట్లకు కళ్లు, దంతాలు, బీఎంఐ వంటి ఉచిత ఆరోగ్య పరీక్షలు అందిస్తున్నట్లు వెల్లడించింది. దీనితో పాటు, ఉద్యోగుల ఆర్థిక సౌలభ్యం కోసం ప్రతి నెల 20వ తేదీలోపు తమ జీతంలో 80 శాతం వరకు విత్‌డ్రా చేసుకునే 'ఎర్లీ యాక్సెస్ టు పే' సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు కంపెనీ తన ప్రకటనలో వివరించింది.

# ముంబైలో కుండపోత వర్షం...

ఆర్థిక రాజధాని ముంబైని సోమవారం భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వానలతో నగర జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వర్షాల ప్రభావం విమాన రాకపోకలపై తీవ్రంగా పడింది. ప్రతికూల వాతావరణం, వెలుతురు సరిగా లేకపోవడంతో ముంబై విమానాశ్రయంలో దిగాల్సిన తొమ్మిది విమానాలు ల్యాండింగ్‌ను రద్దు చేసుకుని గాల్లోనే చక్కర్లు కొట్టాయి (గో-అరౌండ్). మరో విమానాన్ని అధికారులు వేరే నగరానికి మళ్లించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇండిగో, ఆకాశ ఎయిర్ వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు కీలక సూచనలు జారీ చేశాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో విమానాశ్రయానికి చేరుకోవడానికి అదనపు సమయం కేటాయించుకోవాలని కోరాయి. ప్రయాణానికి ముందు తమ విమాన స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో సరిచూసుకోవాలని కూడా సూచించాయి.వర్షాల కారణంగా నగరంలోని అనేక ప్రధాన రహదారులు నీటమునిగాయి. వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, అంధేరి సబ్‌వే, లోఖండ్‌వాలా కాంప్లెక్స్ వంటి ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలు నెమ్మదించి, భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. అటు హార్బర్ లైన్‌లో లోకల్ రైళ్లు కూడా 15 నుంచి 20 నిమిషాల ఆలస్యంగా నడిచాయి.భారీ వర్షాల దృష్ట్యా బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ముందుజాగ్రత్త చర్యగా నగరంలోని పాఠశాలలు, కళాశాలలకు సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి హాఫ్ డే సెలవు ప్రకటించింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై, థానే ప్రాంతాలకు ఆగస్టు 19 వరకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో దహిసార్‌లో 188 మి.మీ., శాంతాక్రూజ్‌లో 85 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## నరేంద్ర మోదీతో శుభాంశు శుక్లా భేటీ...
# ప్రధానికి వ్యోమగామి అపురూప కానుక



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత కీర్తి పతాకాన్ని ఎగురవేసిన భారత వ్యోమగామి, వాయుసేన టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. దేశ రాజధానిలోని ప్రధాని అధికారిక నివాసంలో జరిగిన ఈ సమావేశంలో, శుక్లా ఒక అపురూపమైన కానుకను మోదీకి అందజేశారు. తన చారిత్రాత్మక 'యాక్స్-4' మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి తీసుకెళ్లిన త్రివర్ణ పతాకాన్ని ఆయన ప్రధానికి బహూకరించారు. మానవసహిత అంతరిక్ష యాత్రలో భారత్ సాధిస్తున్న ప్రగతికి ఈ ఘటన ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా శుభాంశు శుక్లా తన అంతరిక్ష యాత్రలోని ఉత్కంఠభరిత క్షణాలను, ఎదురైన సవాళ్లను ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ వ్యోమగాములతో కలిసి సుదీర్ఘకాలం అంతరిక్ష కేంద్రంలో గడిపిన అనుభవాలను పంచుకున్నారు.అక్కడ గురుత్వాకర్షణ లేని స్థితిలో మానవ శరీరంపై కలిగే మార్పులు, స్పేస్‌లో వ్యవసాయానికి సంబంధించిన టెక్నాలజీ వంటి కీలకమైన శాస్త్రీయ ప్రయోగాల వివరాలను తెలియజేశారు. ఈ ప్రయోగాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.
శుక్లా సాహసాన్ని, దేశభక్తిని ప్రధాని మోదీ ప్రశంసలతో ముంచెత్తారు. కేవలం సాంకేతిక విజయాన్నే కాకుండా, యువతరంలో స్ఫూర్తిని రగిలించారని అభినందించారు.మరోవైపు, పార్లమెంటు సైతం శుభాంశు శుక్లా చారిత్రాత్మక విజయంపై ప్రశంసలు కురిపించింది. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. భారత అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో శుక్లా మిషన్ ఒక సువర్ణాధ్యాయమని కొనియాడారు. అయితే ఈ ప్రత్యేక చర్చలో ప్రతిపక్షాలు పాల్గొనలేదు. కానీ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ 'ఎక్స్' వేదికగా శుక్లాను అభినందించారు. "ప్రతి భారతీయుడు గర్వపడేలా శుభాంశు శుక్లా ఈ యాత్రను పూర్తి చేశారు. మన గగన్‌యాన్ కార్యక్రమానికి ఇది ఒక కీలకమైన మైలురాయి" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

## రామంతాపూర్ ఘటనలో
# ఆరుకు చేరిన మృతులు

గాంధీ దవాఖానకు తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ కూడా ఉన్నారు.

**రామంతాపూర్‌లో ఉద్రిక్తత..**

రామంతాపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని బాధితుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో అధికారులు, వారికి మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లిన విద్యుత్ శాఖ సీఎండీని బాధితులు, స్థానికులు అడ్డుకున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ప్రమాదంలో చనిపోయిన ఆరు కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. ప్రతి కుటుంబానికి రూ.కోటి చొప్పున నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అక్కడ పోలీసులు భారీగా మోహరించారు.

# శ్రీకృష్ణ మందిరం వద్ద అన్నదానం



**తెనాలి ఆగస్ట్18(లక్ష్యం న్యూస్) :** స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ లోని శ్రీకృష్ణ మందిరం వద్ద కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బచ్చునబోయిన శ్రీనివాసరావు, బీసీ నాయకులు మేడి బోయిన గంగాయాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బచ్చునబోయిన వెంకటేశ్వర్లు, బచ్చునబోయిన కృష్ణ,తాడి బోయిన ప్రవీణ్, గద్దె ఏడుకొండలు, చట్టు శ్రీనివాసరావు, ఎలమంద, గడవర్తి రాజేష్, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశ్రమానికి రూ1లక్ష విరాళం తెనాలి



**ఆగస్టు18(లక్ష్యం న్యూస్) :** స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ మహాత్మా సేవా శాంతి ఆశ్రమంకు పెదరావూరు గ్రామానికి చెందిన షేక్ బాషా ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారికి ఒక లక్ష రూపాయల చెక్కును ఆశ్రమ నిర్వహణకు అందజేశారు.

సోమవారం ఆశ్రమంలో జరిగిన సేవా కార్యక్రమంలో ధాత షేక్ భాషా మాట్లాడుతూ తన తండ్రి షేక్ హనీఫ్ జ్ఞాపకార్థం విరాళం ఇచ్చినట్లు తెలిపారు. రామలింగాచారి మాట్లాడుతూ విశ్వశాంతికై ప్రతి ఒక్కరూ తమ తమ ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆశ్రమంలోని వృద్ధుల సేవలు నిరాటంకంగా జరిగేందుకు ప్రజలు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జానీ సైదా, కోటేశ్వరరావు ఆశ్రమ వాసులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయం జరగకముందే డ్యామేజి పోల్ మార్చండి



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:** ప్రాణాపాయం జరగకముందే డ్యామేజి పోల్ మార్చమని గౌడ కాలనీ వాసులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ బి కిరణ్ కుమార్కు వినతిపత్రాన్ని అందజేశారు. గౌడ కాలనీలో కూల్ డ్రింక్స్ గౌడన్ ప్రాంతంలోని విద్యుత్ పోల్ కూలేంతగా డ్యామేజి అయింది. ఇదే పోల్ ఎత్తు తక్కువగా ఉండటంతో హైట్ లోడ్ వాహనాల వలన ఇప్పటికి అనేక మార్లు వైర్లు తెగి పడటం జరిగిందని కాలనీ వాసులు తహశీల్దార్కు వివరించారు. ఇప్పటి వరకు వైర్లు తెగినప్పుడు ఎలాంటి జన సంచారం లేదన్నారు. ఎలాంటి ప్రాణాపాయం జరగకముందే సదరు ఫోన్ను మార్పించి గౌడ కాలనీ, శరీన్ కాలనీల వైపు వెళ్ళే విద్యుత్ వైర్లును హైట్ లోడ్ వాహనాలకు తగలనంత ఎత్తుకు సర్దుబాటు చేసేందుకు అవసరమైన పోల్స్ వేయించాలని సోమవారం కాలనీ వాసులు మట్టా శ్రీనివాసరావు, బెల్లంకొండ లక్ష్మీనారాయణ, తుమ్మేపల్లి సాంబశివరావు, చెన్నకేశవరావు, సురేంద్రబాబు, రామబ్రహ్మాచారి, శివశంకర్, నవీన్ కుమార్, భీమేశ్వరరావు తదితరులు తహశీల్దార్ బి కిరణ్ కుమార్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయగా, స్పందించిన తహశీల్దార్ వెంటనే సదరు ఫిర్యాదును పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులకు పంపారు.

# కుంచవరంలో 20న వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట




**కొల్లిపర ఆగస్ట్ 18 (లక్ష్యం న్యూస్) :** మండలంలోని కుంచవరం గ్రామం నందు శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం యాగశాల ప్రవేశం శ్రీ గణపతి పూజ పుణ్యాహవాచనం పంచగవ్య పూజ పాసన వంటి విశేష పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. తన్నీరు శ్రీనివాస్ బాబు నాగమల్లేశ్వరి దంపతుల పర్యవేక్షణలో జరిగాయి.

ఈ పూజాకార్యక్రమంలో తన్నీరు శ్రీనివాసరావు నాగమల్లి దంపతులు, పసుపులేటి మాణిక్యాలరావు సావిత్రి దంపతులు, కవిత పావని, నాగరాజు దంపతులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు యోగా కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య ఆధ్వర్యంలో విశేషంగా నిర్వహించారు 19, 20 తేదీల్లో జరిగే అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని దేవస్థాన కమిటీ తెలియజేసింది.

# నేటి నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :** మాచర్ల పురపాలక సంఘ పరిధిలో మంగళవారం నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ డి. వేణుబాబు సోమవారం తెలిపారు. 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మాచర్ల పురపాలక సంఘం, పూర్ణయ్య సెడ్ బజార్, సెరీన్ కాలనీ సచివాలయముల నందు ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కమీషనర్ డి.వేణుబాబు కోరారు.

# ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుంది: గాదె



**గుంటూరు ఆగస్టు 18, లక్ష్యం ప్రతినిది :** సోమవారం పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో మరియు పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామంలో అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలను ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇప్పటికే రెండుసార్లు వరికి నాట్లేసి నష్టపోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. పోయినసారి ఇలాగే నాట్లు వేసి అకాల వర్షాల వలన పూర్తిగా నష్టపోయామని, మరలా ఇప్పుడు కురిసిన వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, తమకు ప్రభుత్వం అండగా నిలబడాలని కోరారు. వారి నుంచి సమస్యలు విన్న గాదె వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రైతాంగం ఎవరూ కూడా ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. అలాగే అక్కడే ఉండి స్థానికంగా ఉన్న పరిస్థితిని కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజవరపు అచ్చం నాయుడు కి, గుంటూరు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కందుల దుర్గేష్ కి వివరించడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నష్టాలకు సంబంధించిన వివరాలను తెప్పించుకొని, రైతాంగాన్ని పూర్తిస్థాయిలో ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే పంట కాలువలు మరియు డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించి, వాటి పరిస్థితిపై స్థానిక అధికారులతో మాట్లాడడం జరిగింది. త్వరితగతిన పంట పొలాల నుండి నీరు వెళ్లిపోయే విధంగా చర్యలు చేపట్టాలని, లేనిచో ఉన్న ఆ కాస్త పంట కూడా నష్టపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. అలాగే రైతులు యూరియా బస్తాలు మరియు బస్తాలపై ఇబ్బంది పడుతున్న విషయాన్ని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారి దృష్టికి తీసుకొని రాగా, మరియు వెంటనే చేబ్రోలు లో ఉన్న ఎరువుల గూడెంను పరిశీలించడం జరిగింది మరియు వెంటనే అందుకు సంబంధించిన అధికారులతో మాట్లాడి, త్వరితగతిన ఎరువులకు సంబంధించిన సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చట్టాల త్రినాథ్,మేకల రామయ్య, చేబ్రోలు మండల అధ్యక్షులు చందు శ్రీరాములు, పొన్నూరు మండల అధ్యక్షులు నాగి శెట్టి సుబ్బారావు, పొన్నూరు పట్టణ అధ్యక్షులు కరిముల్లా, అధికార ప్రతినిధి శ్రీధర్, చేబ్రోలు గ్రామ అధ్యక్షులు సుజిత్, వెల్లలూరు గ్రామ అధ్యక్షులు వసంత్, స్థానిక నాయకులు భూషణం గారు, రత్న, రామకృష్ణ, శివ మరియు స్థానిక రైతాంగం పాల్గొన్నారు.

# వరదలు వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**తెనాలి ఆగస్టు18(లక్ష్యం న్యూస్) :** భారీ వర్షాలు వరదలు కారణంగా నష్టపోయిన పంట పొలాలను సత్వరమే ఎన్నుమేరేట్ చేసి ఎకరానికి 10వేల రూపాయలు పరిహారం విత్తనాలు ఎరువులు ఉచితంగా అందించాలని కోరుతూ సోమవారం తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రైతులు అధిక వర్షాలు వరదలు వలన నష్టపోవటం జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికే రైతులు కౌలు రైతులు రెండు మూడు పర్యాయములు ఎదబెట్టి ఎకరానికి 15 వేలరూపాయి నష్టపోయారని తెలిపారు. కొలకలూరు హాఫ్పేట,శల పాడు తదితర గ్రామాలకు చెందిన రైతులు తమ ఎరువులను పంట పొలాల వద్ద నిలువ చేసుకుని వర్షాలకు తడిసి పనికి రాకుండా పోవటం వలన మరో 15వేల రూపాయలు నష్టం వాటిలినట్లు ఆయన వివరించారు. నూటికి 70 80 శాతం గా ఉన్న కౌలు రైతులకు దేవాలయ భూములు సాగు చేసుకుంటున్నా సాగుదారులకు ప్రభుత్వం వాగ్దానం చేసిన మేరకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు, అన్నదాత సుఖీభవ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వరదల వలన తెగిపోయిన గండ్లు పడిన పంట కాలువలు మరమ్మత్తులు పూర్తిస్థాయిలో చేయాలని గుర్రపు డెక్కకు తూటాకు తొలగించాలని కోరారు. మూడు నియోజకవర్గాలు ఐదు మండలాలు సంబంధించి 26 వేల గ్రామాలకు నిరందించే పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ ద్వారా సాగునీరు అందించాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు చేసిన వాగ్దానం మేరకు శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని బాధిత పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి పరిహారం ఇప్పించాలని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ వర్షాలు పడక కొన్నాళ్ళు, అధిక వర్షాలు వరదలతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారని ఆవేదన చెందారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. భావన్నారాయణ, సిఐటియు డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వల్లి, రైతులు తమ్మ శివరాం, రవికిషోర్, కళ్ళం శ్రీనివాసరెడ్డి, కే.రవి, గుంపెన రత్తయ్య, కప్పల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ గుంటూరు

**- నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణంలో రాజీ లేదు**

**- 8 నెలల్లో పూర్తి చేసేందుకు తీవ్రంగా కసరత్తు**

**- వర్షాకాలమైనా పనులు వేగవంతం**

**- బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు ఆగస్టు 18 లక్ష్యం ప్రతినిది :** గుంటూరు నగరాన్ని అభివృద్ధికి కేరాఫ్ గా తీర్చిదిద్దుతున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు శరవేగంగా పరుగులు పెడుతున్నాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. పాత గుంటూరులోని నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఇప్పటి వరకు పనులు ఎంత వరకు పూర్తయ్యాయి ? ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారు ? వర్షాకాలంలో పనులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి ? వంటి అంశాలను కాంట్రాక్టర్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టామని తెలిపారు. ఎనిమిది నెలల కాలంలో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు పట్టుదలగా ఉన్నామని వెల్లడించారు. బ్రిడ్జి క్వాలిటీ విషయంలో కొంచెం కూడా రాజీ లేదని స్పష్టం చేశారు. బ్రిడ్జి నిర్మాణ సందర్భంగా వాహనదారులు ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. అధికారులు బ్రిడ్జికి ఇరువైపులా రోడ్లు నిర్మించారని, దీంతో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, దీంతో ప్రజలు అవస్థలు పడ్డారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.

# గంజాయి ముఠా అరెస్టు



**తెనాలి ఆగస్టు18(లక్ష్యం న్యూస్) :** తెనాలి నియోజకవర్గంలో నిషేధిత గంజాయిని విక్రయిస్తూ, సేవిస్తూ యువతకు అలవాటు చేస్తున్న 15 మందిని వేరువేరుగా రెండు గంజాయి విక్రయ కేసుల్లో అరెస్టు చేసినట్లు డిఎస్పి జనార్ధన రావు తెలిపారు.సోమవారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో జరిగిన మీడియా సమావేశంలో వివరాలను డిఎస్పి జనార్దన్ రావు వెల్లడించారు. 15 మందిని పట్టుకున్న పోలీసు అధికారులను సిబ్బందిని అభినందించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోను, అలాగే కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలో వేర్వేరు చోట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్న 15 మంది వద్ద ఉన్న గంజాయి మొత్తం మూడు కిలోల 350 గ్రాములు ఉందని డిఎస్పి తెలిపారు. వారి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని 15 మందిని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి బి జనార్ధన రావు తెలియజేశారు. తెనాలి త్రీటౌన్ పరిధిలోని సుల్తానాబాద్ శివారులో చెట్ల గుబురులో గంజాయిని సేవిస్తున్న 8 మందిని డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించి వెంటనే వారిని అరెస్టు చేయగా ఒకరు పరారీ అయ్యారని అతనిని కూడా పట్టుకుంటామని డిఎస్పి చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకి, గంజాయి వంటివి సేవించేడానికి ఆలవాలమైన చెట్ల మదుగును సిఐ రమేష్ బాబు ఎస్సైలు, ప్రోక్లైనర్ ద్వారా తొలగించటం జరిగిందని చెప్పారు.వారు అదుపులో తీసుకున్న 8 మంది నుండి కిలో 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే కొల్లిపరలో ఇదేవిధంగా గంజాయిని విక్రయిస్తూ, సేవిస్తూ యువతకు అలవాటు చేస్తున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్న కొల్లిపర పోలీసు స్టేషన్ అధికారులు, సిబ్బంది వారి నుంచి కిలో 600 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి జనార్దన రావు తెలియచేశారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామని డీఎస్పీ జనార్దన్ రావు తెలిపారు. గంజాయి విక్రయాలను ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నా పక్క రాష్ట్రాల నుండి అడ్డదారుల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని చెప్పారు.

ఇటువంటి వారిపై ప్రత్యేక పోలీస్ బృందాన్ని నిఘా పెట్టడం జరిగిందని చెప్పారు. గంజాయి విక్రయాలు అలాగే దాన్ని సేవించటం లాంటివి పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు ప్రజల కూడా సహకరించాలని డిఎస్పి జనార్దన రావు తెలిపారు. ఈ సందర్భంగా త్రీటౌన్ పోలీస్ స్టేషన్ అధికారులని, సిబ్బందిని అలాగే కొల్లిపర పోలీస్ స్టేషన్ అధికారులని సిబ్బందిని డిఎస్పి జనార్దన రావు అభినందించారు. కాగా తెనాలి సబ్ డివిజన్ పోలీసు శాఖ గంజాయి విక్రయాలపై తీసుకుంటున్న విస్తృత చర్యల నేపథ్యంలో అతి కొద్ది రోజుల వ్యవధిలో సుమారు 40 మందికి పైగా గంజాయిని విక్రయించే వారిని అలాగే గంజాయిని సేవించే వ్యక్తులను పట్టుకోవటంపై సబ్ డివిజన్ పోలీసు శాఖ అధికారులను ప్రజలు ప్రశంసిస్తున్నారు

# హౌసింగ్ ఏఈ మరియదాసుకు ఘన సన్మానం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :** ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మాచర్ల మండల పరిధిలో ఉత్తమ హౌసింగ్ ఏఈగా అవార్డు అందుకున్న సాతులూరి మరియాదాసును వేముల దుర్గ ప్రసాద్, హౌసింగ్ కార్యాలయ సిబ్బంది సోమవారం ఉదయం ఘనంగా సత్కరించారు. స్థానిక హౌసింగ్ ఏఈ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిఈ బాలాజీ నాయక్, ఇబ్బంది ఏఈ మరియదాసును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏఈ మరియదాసు మాట్లాడుతూ డిఈ బాలాజీ నాయక్, హౌసింగ్ సిబ్బంది కృషి, ప్రోత్సహం వల్లనే తనకు ఈ అవార్డు సాధ్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్సెపెక్టర్లు కిన్నెర తేజ, ఎం. మహేంద్ర కుమార్, అలీ, ఎలీసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సంబంధించి 86 ఫిర్యాదులు అందాయి.**





**నరసరావుపేట ఆగస్టు 18 (లక్ష్యం న్యూస్):** నాదెండ్ల మండలం గిరిజవోలు గ్రామానికి చెందిన షేక్.రబ్బాని, వినుకొండ పట్టణానికి చెందిన షేక్ ఖాజా మొహిద్దిన్, నరసరావుపేట కు చెందిన షేక్ మస్తాన్ భాష అను ముగ్గురు ఎంసీఏ పూర్తి చేసి జాబ్ కొరకు హైదరాబాదు వెళ్ళగా అక్కడ షేక్. జబ్బర్ అనే వ్యక్తి ద్వారా కాసరగడ్డ నరేంద్ర అను అతను పరిచయమై ఐటి జాబ్స్ ఇప్పిస్తానని అందుకు ప్రతిఫలంగా 4,00,000/- రూపాయలు చెల్లించమని, డబ్బులు చెల్లించిన అనంతరం రెండు మూడు నెలలలో జాబ్స్ ఇప్పిస్తానని ఆరునెలల వరకు ఇప్పించనట్లు, ఆరు నెలల అనంతరం ఉద్యోగాలు ఇప్పించనందున నాలుగు లక్షల రూపాయలు వెనకకు తిరిగి ఇస్తానని చెప్పి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు, డబ్బులు అడుగుతుంటే బెదిరిస్తున్నట్లు, మేము కేసు పెడతాము అని అంటే నేను కూడా మీ మీద కేసు పెడతాను అని బెదిరిస్తున్నందుకు గాను విచారణ జరిపి తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

వినుకొండ పట్టణానికి చెందిన తోట అజయ్ కు గోద్రెజ్ ప్రాపర్టీస్ లో జాబ్ అని చెప్పి వర్క్ ఫ్రం హెూం ఒక ప్లాట్ ఫామ్ క్రియేట్ చేసి అతని ఫోన్ నెంబర్‌ను క్రియేట్ చేసి, అతని ఐడి నెంబర్ (216819) ద్వారా డబ్బులు వస్తాయి అని ఆశ చూపించి ఫిర్యాదు కు ప్రాజెక్టు వర్క్ అని చెప్పి రోజు 20,30 ప్రాజెక్టు పనుల ద్వారా కమిషన్ ఇస్తామని చెప్పినట్లు, ఈ విషయం ఫిర్యాది ది.28/07/2025 వ తేదీన తన స్నేహితుడు అయిన చెరుకు పాలెం గ్రామానికి చెందిన సద్దాం ఖాన్ కు తెలియపరచగా ఫిర్యాది కి ఫోన్ పే ద్వారా 58,000/- రూపాయలు పంపినట్లు సదరు సొమ్మును గోద్రెజ్ ప్రాపర్టీస్ వారికి పంపినట్లు, అప్పటి నుండి ది.13/08/2025 వ తేదీ వరకు 35,50,000/- రూపాయలు చెల్లించడం జరిగిందని, అంతట మోసపోయానని గ్రహించిన ఫిర్యాది డబ్బులు అడిగితే ఇంకా ఐదు లక్షల రూపాయలు కడితే మీ డబ్బులు మీకు ఇస్తామని చెబుతున్నట్లు కావున తనకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

ఎడ్లపాడు గ్రామానికి చెందిన దొప్పలపూడి శ్రీకాంత్ అను అతను మరియు కొంత మంది రైతులు ఎడ్లపాడు యూనియన్ బ్యాంక్ నందు బంగారం కొదవ పెట్టి వ్యవసాయ రుణం తీసుకున్నట్లు, బ్యాంకు నందు గోల్డ్ అప్రేచర్‌గా పని చేయుచున్న నిడమనూరు హరీష్ అను అతను ఫిర్యాదు చేత బంగారం రెన్యువల్ అని చెప్పి ఫిర్యాదుకు తెలియకుండా పత్రాల మీద సంతకాలు చేయించుకున్నట్లు, ఆ పత్రాల ద్వారా హరీష్ మరియు బ్యాంకు సిబ్బంది రైతుల మీద కొత్త అకౌంట్లు తీసి దొంగ బంగారం కొదవ పెట్టి లోన్లు తీసుకున్నట్లు, ఈ వ్యవహారం మొత్తం 2019 వ సంవత్సరం నుండి జరుగుతుండగా 2023 ఆగస్టు నెల లో బ్యాంకు వారి ఆడిట్ లో భాగంగా విజయవాడ నుంచి సిబ్బంది వచ్చి ఆడిట్ చేయగా బంగారం నకిలీదని బయటపడినట్లు, సదరు బ్యాంకు వారు గోల్డ్ అప్రైజర్ హరీష్ మీద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు, ఆ కేసు నందు రైతుల పేర్లను చార్జిషీట్ లో సాక్షులుగా చేర్చినట్లు, కానీ రుణం తీసుకున్న వారి యొక్క అసలైన బంగారం డబ్బులు కట్టించుకొని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నందుకు గాను ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

క్రోసూరు మండలం గరికపాడు గ్రామానికి చెందిన గార్లపాటి అనురాధ అను ఆమెకు పెళ్లి అయిన ఒక సంవత్సరానికి భర్త చనిపోయినట్లు, ఆమెకు ఒక కుమారుడు సంతానం ఉన్నట్లు, అయితే ఆమెకు బంధువైనటువంటి సంగు శ్రీనివాసరావు బృగబండ గ్రామం, సత్తెనపల్లి మండలం నకు చెందినటువంటి అతను వివాహం చేసుకుంటానని నమ్మబలికి కొన్ని రోజులు దాచేపల్లి గ్రామంలోని సంగు శ్రీనివాసరావు నివాసంలో సహజీవనం చేసినట్లు, కానీ అతను ఫిర్యాది ని పెళ్లి చేసుకోకుండా గరికపాడు గ్రామంలో వదిలిపెట్టి మోసం చేసినట్లు, అదేవిధంగా గాదేవారి పాలెంలో ఫిర్యాదు ని అడ్డుపెట్టుకొని తెలిసిన వారి వద్ద రెండు లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసినందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

నరసరావుపేట యోగయ్య నగర్‌కు చెందిన డ్వాక్రా సురక్ష మహిళ పొదుపు గ్రూపు నందు ఉన్న పదిమంది సభ్యులకు పది లక్షల రూపాయల లోన్ తీసుకున్నట్లు,గ్రూప్ లీడర్ అయిన జాన్ బి కి ఆరోగ్యం బాగా లేకపోవడం వలన సెకండ్ లీడర్ అయిన సుజాత కి ప్రతినెల తొమ్మిది మంది సభ్యులు కలిసి 23,400/- రూపాయలు చొప్పున 15 నెలల కు 3,51,000/- రూపాయలు చెల్లించినట్లు, కానీ రెండవ లీడర్ అయిన సుజాత తన సొంత ప్రయోజనాలకు వాడుకొని బ్యాంకులో జమ చేయనందున గ్రూప్ ఆర్.పి అయిన నూర్జహాన్‌కు తెలియపరచగా ఆమె నుంచి ఎటువంటి సమాధానము రాలేదు. అంతట సుజాతను నిలదీయగా గ్రూపు సభ్యుల మీద కర్రలతో దాడి చేసినందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు. అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల కొరకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ పిజిఆర్ఎస్ నందు ఎస్పీ తో పాటు క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్పి ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

# నన్ను కాపాడండి సార్



**నరసరావుపేట ఆగస్టు 18 (లక్ష్యం న్యూస్):** నా పేరు కొర్నెపాటి సుబ్బారావు, నా భార్య నాగేంద్రం మేము నరసరావుపేట వినుకొండ రోడ్ లో నీ తాళ్ళూరి నగర్ నివసిస్తూ వృత్తిరీత్యా పెళ్లిళ్లకి డెకరేషన్ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాను నాకు ఇద్దరు కొడుకులు వెంకట్రావు, శ్రీనివాసరావు మరియు ఒక కూతురు కమల కుమారి నా పెద్ద కొడుకు వెంకట్రావుకి మరియు నా కూతురు కమల కుమారికి వివాహాలు అయినవి. నా చిన్న కొడుకు శ్రీనివాసరావు సివిల్స్ ప్రిపరేషన్ అంటూ గత 10సంవఅలత్సరాలుగా హైదరాబాద్లోనే ఉంటున్నాడు. ప్రతినెల అతనికి రూ.25,000/-లు ఖర్చులకి పంపుతాను. నా కొడుకులు, నా తో గొడవ పడి ఆస్తిని పంచాలని గొడవ చేసినారు. కాకాని గ్రామంలోని నా పూర్వార్జితమైన ఆస్తిని, పెళ్లిళ్ళ వంట సామాగ్రి మరియు టెంట్ హౌస్ వ్యాపారము వెంకట్రావుకి అప్పగించాను. తృప్తిలేని నా పెద్ద కొడుకు వెంకట్రావు ఎలాగైనా నరసరావుపేటలో నేను చేయుచున్న డెకరేషన్ పనిలో నుండి నన్ను తప్పించి, తాను చేసుకోవాలనే దురాశతో నా క్రింద పని చేసే పని వారితో నాకు తప్పుడు సంబంధం అంటగడుతూ నాభార్య నాగేంద్రంకు చెప్పి మా భార్యాభర్తల మధ్య గొడవలు పెట్టినాడు. ది. 20-02-2022న పని నిమిత్తము నేను జమిందార్ ఫంక్షన్ హాల్ కి వెళ్లినాను. అక్కడికి నా చిన్న కొడుకుని రెచ్చగొట్టి తీస్కోని వచ్చి వారు నేను తండ్రినని, వృద్ధుడనని, లేకుండా ముసుగులు వేసుకొని నన్ను కొట్టినారు. ఆ దాడిలో నాతో పాటు మేనేజర్ వెంకటేశ్వరరావు మరియు మండపం ఓనర్ బాబి కి దెబ్బలు తగిలినాయి నేను వారి మీద మనసులో ఏం పెట్టుకోకుండా నా పని నేను చేసుకుంటూ ఉన్నాను. ది.24-12-2024 న క్రిస్మస్ పండుగ సందర్భంగా నా పెద్ద కొడుకు, అతని భార్య మరియు పిల్లలు, నా చిన్న కొడుకు మరియు నా కూతురు మరియు అల్లుడు వాళ్ళ పిల్లలు మా ఇంటికి వచ్చారు. వచ్చి రాగానే నా పెద్ద కొడుకు నేను ఉంటున్న ఇంటిని వాళ్లకు రాయమని గొడవ పెట్టుకున్నాడు. దానికి నేను, నా తర్వాత మీకేగా వచ్చేది ఇప్పుడు దీని కోసం ఎందుకు గొడవ పండగ రోజుల్లో అని అక్కడ నుండి వెళ్లాను. ది. 27-12-24 పొద్దున్న సుమారు పది గంటలకు నా చిన్న కొడుకు నా దగ్గరకు వచ్చి న్యూ ఇయర్ వస్తుంది విజయవాడ నుండి పూలు తెప్పిస్తే బొకే తయారు చేసి అమ్ముకుంటాను అని నాతో చెప్పగా నేను నువ్వు సివిల్స్ ప్రిపేర్ అవుతున్నావు గదా అదే చూసుకో ఈ పనులు నీకెందుకురా అని అన్నాను. సాయంత్రం సుమారు 6 గం మా చిల్లర కొట్టులో నేను ఉండగా నా చిన్న కొడుకు పూలు కోసం చెప్పావా లేదా అని దురుసుగా అడుగగా నేను నీకు ఆ పని వద్దని చెప్పాను కదా ఇంకెందుకు వదిలెయ్ అనగా నా కొడుకులు ఇద్దరు నా పైన ఎగబడి కొట్టి నాదగ్గర ఉన్న రూ.30,000/-లాక్కుని నా ఫోన్ సమ్సంగ్ స్మార్ట్ ఫోన్ ని రోడ్డుకేసి పగులగొట్టి నా కొడుకులు, కూతురు కొడుకు ఈ నా కొడుకు మనం చెప్పిన మాట వినడం లేదు, మనం బాగుపడటం ఇష్టం లేదు, ఈ నా కొడుకుని చితకబాదితే వాడే వింటాడు కొట్టండి అనడంతో నన్ను డెకరేషన్ వాడే కర్రలు, ఇనుప సామాన్లలో చేతికి దొరికిన వాటిని తీస్కోని ఇష్టము వచ్చినట్లు కొడుతుంటే నన్ను కొట్టకండి నొప్పులు తట్టుకోలేక పోతున్నాను అని ఏడ్చి అరిచిన నా మొర వినలేదు. నా నోటిలో గుడ్డ పెట్టి ఆపి ఆపి అలా రాత్రి 11గంటల వరకు నన్ను చావబాదినారు. నా అల్లుడ్ని నువ్వన్నా కొట్టొద్దని చెప్పయ్య అని కాళ్ళ పట్టుకొని బ్రతిమాలినా అడ్డుపడలేదు వారిని ఆపలేదు. నా వొళ్ళు చల్లబడి చిన్నగా స్పృహ కోల్పోయినాను. ది. 28-12-2024 సుమారు మూడున్నర గంటల సమయంలో నన్ను నరసరావుపేట లోని శ్రీ హాస్పిటల్లో చేర్పించినారు. డాక్టర్ కి డెకరేషన్ సామాన్లు మీద పడినట్లు నా భార్య చెప్పడంతో హాస్పిటల్ స్టాఫ్ అలాగే రాసుకొని రెండు రోజులు అబ్జర్వేషన్లో పెట్టినారు. డాక్టర్ నా ఎక్రే, స్కానింగ్ రిపోర్టులు పరిశీలించి నాకు రెండు చేతుల వెళ్ళు, ఎడమ చేతి ఎముక మరియు కాళ్ళ గిలక విరిగినాయి ఇవి సామాను పడటం వల్ల తగిలిన దెబ్బలు కాదు ఏం జరిగిందని నన్ను అడగగా పక్కనే ఉన్న నా భార్య నిజం చెబితే నిన్ను చంపేస్తామని బెదిరించింది. అందుకు నేను ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉన్నాను. ఆపరేషన్ సమయంలో డాక్టర్ కి జరిగినదంతా చెప్పినాను. అది చూసిన నాభార్య నన్ను వదిలేసి హాస్పిటల్ నుండి తన వస్తువులను తీసుకొని వెళ్లిపోయింది. డాక్టర్ కి నా కుటుంబం నుండి నాకు ప్రాణహాని ఉంది అని చెప్పగా ది. 04-1-2025 న సరసరావుపేట రూరల్ పోలీస్ వారికి కంప్లయింట్ ఇస్తున్న అని తెలుసుకొని నా భార్య నా కూతురు మరియు అల్లుడు రాత్రి 9 గం మా మీద రిపోర్టు ఇస్తావా హాస్పిటల్లో నుండి బయటకి రా నీ అంతు చూస్తామంటూ బెదిరించినారు. దయచేసి నన్ను కాపాడండి అంటూ పల్నాడు జిల్లా ఎస్పీ కి కలసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

# ప్రభుత్వ హామీలకు పూర్తిస్థాయిలో కార్యరూపం




**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :** కూటమి ప్రభుత్వ మంత్రులు ఇచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చుతున్నాయని ప్రభుత్వ హామీల కమిటి సభ్యులు,మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మీడియాకు తెలిపారు. సోమవారం ఏపీ అసెంబ్లీ కమిటీ సమావేశ మందిరంలో ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్ కామినేని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, శాసన సభలో మంత్రులు అభివృద్ధి పనులపై ప్రజలకు ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాలపై తయారు చేసిన ప్రణాళికలపై చర్చించడం జరిగిందని ఆయన వెల్లడిరచారు. అభివృద్ధే ధ్యేయంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, ఇచ్చిన ప్రతి హామీ అమలు అవుతోందిని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో దాదాపు 90 శాతం పైగా అమల్కెయ్యాయని వివరించారు. అలానే ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, మౌలిక వసతులు, మానవనరుల కల్పనలో సింహభాగం నిధులు ఖర్చు చేస్తోందని ఆయన చెప్పారు.


## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సి.పి.రాధాకృష్ణన్ ఖరారు..

**ఢిల్లీ ఆగస్టు 18 లక్ష్యం ప్రతినిధి :** తమిళనాడు బీజేపీ సీనియర్ నేత సి.పి.రాధాకృష్ణన్. సి.పి.రాధాకృష్ణన్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా.ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న సి.పి. రాధాకృష్ణన్. గతంలో ఝార్ఖండ్, తెలంగాణకు గవర్నర్‌గా పనిచేసిన సి.పి. రాధాకృష్ణన్. కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్.



## ఏపీలో 5 జిల్లాలకు రెడ్ అలెర్ట్..

**అమరావతి ఆగస్టు 18 లక్ష్యం ప్రతినిది..** దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరో 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశముందని, ఈ నెల 19న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతం మధ్య తీరం దాటవచ్చని వాతావరణ కేంద్రం డైరెక్టర్ భారతి తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. విశాఖ, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు.



**తాడికొండ, ఆగస్టు18 :** నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ మండల పరిధిలోని కంతేరు గ్రామంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా వాసిరెడ్డి జయరామయ్య నియమితులయ్యారు. తొలతగా అంబేద్కర్ విగ్రహానికి,బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి అనంతరం ఎన్టీ రామారావు విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పత్తి పరుపు సాంబయ్య,బుల్ల బాబురావు మరియు కూటమి నాయకులు రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు,బుల్ల విజయరావు, కర్రీ బాలబాబు, బ్రహ్మనాయుడు, చింకా శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లకు పేద ప్రజల నుండి విశేష స్పందన కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు ఆగస్టు 18 లక్ష్యం ప్రతినిది :** గుంటూరు నగరంలో క్యాంటీన్ కి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం అందించేందుకు అక్షయ పాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో ఏర్పాటు చేసిన 7 అన్న క్యాంటీన్లకు ప్రతి రోజు ఆహారం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతూ ఉందన్నారు.

అక్షయపాత్ర సిబ్బంది ప్రతి రోజు ఇండెంట్ రూపొందించేప్పుడు క్యాంటీన్ కి వచ్చే వారికి ఆహారం అందలేదని ఫిర్యాదు రాకుండా చూడాలన్నారు. అలాగే జిఎంసి నుండి క్యాంటీన్ల వారీగా విధులు కేటాయించిన నోడల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు కల్పించాలన్నారు. క్యాంటీన్లలో శుచి, శుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున త్రాగునీటి సరఫరాలో జాగ్రత్త వహించాలన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ




**కర్లపాలెం ఆగస్టు18 లక్ష్యం :** శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం లో భాగంగా ఒక పేద కుటుంబానికి 10 కేజీల బియ్యం ను ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ రాజు మరియు కోణం కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ, తన వంతు సహాయంగా బియ్యము, నిత్యవసర సరుకులు ,దుప్పట్లు అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయుత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన పృథ్వీరాజు, మంతెన రామరాజు వరంగల్ , పెనుమెచ్చ మల్లికార్జున రాజు, మంతెన సతీష్ కుమార్, పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలి



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :** మాచర్ల పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని సోమవారం గ్రీవెన్స్ లో తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ప్రెస్ క్లబ్ భవన ఆవశ్యకత, పడుతున్న ఇబ్బందులు గురించి తహశీల్దార్ కు వివరించారు. ఈ విషయంపై తహశీల్దార్ కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందించి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో ఐజెయు సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, జిల్లా సహాయ కార్యదర్శి మాగులూరి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాధాకృష్ణమూర్తి, నంద్యాల చెన్నారెడ్డి, కోవూరి శ్రీనివాసరావు, షేక్ సుభాని తదితరులున్నారు.

# లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్! కొంతమందికి పాలు సరిపడవు.. ఎందుకంటే?



పాలు సంపూర్ణాహారం. తల్లికి పాలు పడకపోతే.. పిల్లలకు ఆవు లేదా గేదె పాలు ఇచ్చి పెంచుతారు. సాధారణంగా అందరికీ సరిపడే పాలు.. కొంతమందికి మాత్రం సరిపడవు. పాలలోని చక్కెర వారి ఒంటికి సరిపడక పోవడంతో కడుపు ఉబ్బరం, నీళ్ల విరేచనాలు వంటి కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ పరిస్థితిని 'లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అంటారు. ఈ సమస్యపై అవగాహన కల్పించే కథనమిది. సాధారణంగా మనందరి చిన్నపేగుల్లో 'లాక్టేజ్' అనే ఎంజైమ్స్ విడుదలవుతాయి. ఇవి పాలలో ఉండే లాక్టోజ్ అనే చక్కెరను జీర్ణం చేస్తాయి. కొందరిలో ఈ ఎంజైమ్ ఉత్పాదన చాలా తక్కువగా ఉంటుంది. అలాంటి వారిలో 'లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అనే సమస్య కనిపిస్తుంది. ఈ లాక్టేజ్ అనే ఎంజైమ్.. పాలలోని చక్కెరను గ్లూకోజ్, గలాక్టోజ్ అనే రెండు పదార్థాలుగా మారుస్తుంది. ఇవి చాలా తేలిగ్గా చిన్నపేగుల్లోకి ఇంకిపోయి.. అక్కడి నుంచి రక్తప్రవాహంలో కలిసి దేహానికి శక్తిని అందిస్తాయి. ఒకవేళ ఈ లాక్టేజ్ చాలా చాలా తక్కువగా ఉంటే.. పాలలోని చక్కెర అయిన లాక్టోజ్ చిన్నపేగుల ప్రాంతంలో రక్తంలో ఇంకిపోకుండా పెద్దపేగుల్లోకి ప్రవేశిస్తుంది. జీర్ణం కాని ఆహారంగా అక్కడికి చేరుకున్న ఆ చక్కెర పదార్థాల్లో బ్యాక్టీరియా ఉత్పన్నం అవుతుంది. దాంతో కొన్ని ఇబ్బందికరమైన లక్షణాలు కనిపిస్తాయి.

**ఇందులో రకాలు లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్‌లో మూడు రకాలు. అవి..**

**ప్రైమరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ :** చిన్నప్పుడు పాలు పట్టే సమయంలో ఉత్పత్తి అయ్యే లాక్టేజ్ మోతాదు.. శిశువుల్లో పాలు మాన్పించాక అకస్మాత్తుగా బాగా తగ్గిపోతుంది. దాంతో వాళ్లు పెరిగి పెద్దయ్యాక పాలు, పాల ఉత్పాదనల్ని సరిగ్గా జీర్ణం చేసుకోలేరు. సెకండరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ : ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చి తగ్గాక.. ఒకవేళ చిన్నపేగుల్లో లాక్టేట్ ఉత్పాదన తగ్గిపోవచ్చు. ఇక మరికొందరిలో ఏదైనా సమస్య వచ్చి, చిన్నపేగుల ప్రాంతంలో శస్త్రచికిత్స జరిగినప్పుడు కూడా ఇదే జరగవచ్చు. ఇలా వచ్చిన సమస్యను 'సెకండరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అంటారు. ఇలా జరిగినప్పుడు కనిపించే లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వల్ల పేగుల్లో బ్యాక్టీరియా విపరీతంగా పెరగడం, సీలియాక్ డిసీజ్, క్రోన్స్ డిసీజ్ వంటి జబ్బులకు దారితీయవచ్చు.

కంజెనిటల్/ డెవలప్‌మెంటల్ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ : కొందరు చిన్నపిల్లల్లో స్వతహాగానే పుట్టినప్పటి నుంచి లాక్టేజ్ ఎంజైమ్ సరిగా ఉత్పాదన కాదు. ఇలాంటి పిల్లల్లో పసితనం నుంచే లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ సమస్య వస్తుంది.

**లక్షణాలు :** ఈ సమస్యతో బాధపడేవారిలో పాలు తాగిన 30 నిమిషాల నుంచి రెండు గంటల్లో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. కేవలం పాలు మాత్రమే కాదు.. లాక్టోజ్ ఉన్న ఇతర ఆహారాలు తీసుకున్నా కూడా ఇవే లక్షణాలు కనిపిస్తాయి. అవి..

**నీళ్ల విరేచనాలు (డయేరియా)**

**వికారం/ వాంతులు**

**కడుపు కండరాలు పట్టేయడం (స్టమక్ క్రాంప్స్)**

**కడుపులో గ్యాస్ నిండటం**

**చికిత్స :** సాధారణంగా ఈ సమస్య వల్ల కలిగే ఇబ్బంది కొంతసేపటి తర్వాత దానంతట అదే సద్దుమణిగి పోవచ్చు. కొంతమందిలో మాత్రం దీనివల్ల కలిగే ఇబ్బందులు చాలా ఎక్కువగా ఉంటాయి. అయితే చికిత్స కోసం ఏ సమస్య కారణంగా ఇది వచ్చిందో తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఆ సమస్య తాలూకు అసలు కారణానికి (అండర్‌లయింగ్ కాజ్‌కు) పూర్తి చికిత్స చేసినప్పుడు ఈ సమస్య కూడా తగ్గిపోవచ్చు.

**డాక్టర్‌ను ఎప్పుడు కలవాలంటే..**

ముందుగా చెప్పినట్లు సమస్య తీవ్రత తక్కువగా ఉన్నవారిలో ఇది దానంతట అదే తగ్గుతుంది. అలా కాకుండా పాలతో మాత్రమే కాకుండా ఇతర పాల ఉత్పాదనలు (డెయిరీ ప్రొడక్ట్స్) తీసుకున్నప్పుడు సమస్య తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే.. డాక్టర్‌ను తప్పక సంప్రదించాల్సి ఉంటుంది.

# కార్పొరేట్.. లేడీ ఫింగర్!



ప్రకటనల రంగంలోనే తొలిసారిగా.. రెడిఫ్ ఫ్యూజన్ బ్రాండ్ సొల్యూషన్స్ అనే సంస్థ వినూత్నమైన అడ్వర్టయిజింగ్ ఏజెన్సీని ఏర్పాటుచేసింది. ఇందులో సీయీవో నుంచి కాపీ రైటర్ వరకు అందరూ మహిళలే. నిజానికి టీవీ, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల్లో.. చాలా వరకూ మహిళలకు సంబంధించిన ఉత్పత్తులే ఉంటాయి. ఆయా ప్రకటనల లక్ష్యం కూడా మహిళలే. కానీ ఆ మాధ్యమాన్ని పురుషులే శాసిస్తున్నారు. ఈ ధోరణికి కాలం చెల్లినట్టే అంటున్నారు యాడ్ గురువులు. అడ్వర్టయిజింగ్ నిపుణురాలు తీస్తా సేన్ ఈ కార్పొరేట్ ప్రమీల రాజ్యానికి నాయకత్వం వహిస్తున్నారు. ఏజెన్సీ పేరు కూడా వినూత్నంగానే పెట్టుకున్నారు.. లేడీఫింగర్! ఇప్పటికే అమెరికా, యూకేలాంటి చోట్ల 'అందరూ మహిళలే' కాన్సెప్ట్‌తో చాలా కంపెనీలు పుట్టుకొచ్చాయి. ఒక కవి హృదయాన్ని మరో కవి మాత్రమే అర్థం చేసుకోగలడు అన్నట్టు, ఒక మహిళ అంతరంగం ఇంకో మహిళకే అర్థం అవుతుంది. దీంతో ప్రకటనల ఇతివృత్తాల ఎంపిక సులభం అవుతుంది. కానీ, పురుషాధిక్య ప్రపంచంలో ఈ మహిళా బృందం ఎంతవరకు విజయం సాధిస్తుందో చూడాలి.

# కళలతో ఒత్తిడిని గెలిచా




ఫిన్‌టెక్ సంస్థ కినారా క్యాపిటల్స్ సీయీవో హార్దిక షాకు చిత్రలేఖనం అంటే ఇష్టం. టీనేజ్‌లోనే కుంచెతో స్నేహం మొదలైంది. ఆ బంధం ఇప్పటికీ కొనసాగుతున్నది. 'ఇప్పుడిప్పుడే పర్ఫెక్షన్ కోసం ప్రయత్నిస్తున్నా. ముఖ్యంగా పోర్ట్రెయిట్స్ మీద దృష్టి పెడుతున్నా. మొదట్లో పెన్సిల్‌తో గీసేదాన్ని. ఆ తర్వాత చార్‌కోల్ ఎంచుకున్నా. ఆయిల్ పెయింటింగ్స్ కూడా అలవోకగా వేస్తున్నా. ఒత్తిడి నుంచి బయట పడటానికి కళలను మించిన మాధ్యమం లేదు' అంటారామె.

కినారా క్యాపిటల్స్‌కు తెలంగాణ సహా ఆరు రాష్ట్రాల్లో నూటపాతిక శాఖలు ఉన్నాయి. గత ఏడాది రూ. 2,500 కోట్ల మొత్తాన్ని చిన్న వ్యాపారులకు రుణంగా ఇచ్చింది. 'దేనికీ సులభంగా తలవంచకూడదు. ఎప్పుడూ ఓటమిని అంగీకరించకూడదు. అందుకే నేను పట్టుబట్టి కుండలు చేయడం నేర్చుకున్నా. ఇప్పుడు ఆ కుండల మీద పెయింటింగ్స్ వేస్తున్నా. మొత్తానికి మనకంటూ కొంత సమయం కేటాయించుకోవాల్సిందే' అని తోటి మహిళలకు చెబుతారు హార్దిక. ఆమె వయసు యాభై ఒకటి. రిటైర్మెంట్ ఆలోచనలు లేవు కానీ.. భవిష్యత్తు గురించి లోతుగానే ఆలోచిస్తున్నారు.

# అలంకరణకు పరిశ్రమ హోదా.. సౌందర్య సంరక్షణకు అంతర్జాతీయ ప్రమాణాలు

అలంకరణకు ఓ పరిశ్రమ హోదా తెచ్చారు. సౌందర్య సంరక్షణకు అంతర్జాతీయ ప్రమాణాలు జోడించారు. సామాన్యులను సెలెబ్రిటీలుగా మార్చారు. సెలెబ్రిటీలను స్టార్స్‌గా మెరిపించారు. వేలమంది మహిళలకు ఉపాధి శిక్షణనిచ్చి.. సమాజంలో నిలువగలమనే, గెలువగలమనే ఆత్మవిశ్వాసం నింపారు. కష్టాలకు, కన్నీళ్లకు తావులేని అందమైన సమాజమే తన లక్ష్యమని చెబుతారు 'మిర్రర్స్ లగ్జరీ సెలూన్స్' అధినేత్రి గూడపాటి విజయలక్ష్మి. అందానికి అద్దంతో అనుబంధం ఎక్కువ. కష్టపడేవారికే విజయం సొంతమవుతుంది. ఈ రెండు అంశాలే.. విజయలక్ష్మిని మునుముందుకు నడిపిస్తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ నెల్లూరు జిల్లా వాకాడులో పుట్టిందామె. చదువుకునే రోజుల్లోనే ఏదైనా సాధించాలనే కసి ఉండేది. అదే స్కూల్ చాంపియన్‌ను చేసింది. అప్పటికి తనకు తెలిసినవి రెండే.. చదువు, క్రీడలు. చదువు ఓ సమస్యే కాదు. తను ఏకసంథాగ్రాహి. క్రీడలంటారా? మైదానంలో దిగితే శివంగే. లాంగ్‌జంప్‌లో ప్రతి ప్రయత్నం ఓ రికార్డే. ఖోఖోలో ప్రత్యర్థి జట్టుకు చెమటలు పట్టించేది. తనే కాదు, తనవాళ్లూ అందరికంటే ముందుండాలని తాపత్రయపడేది. సాయంత్రం బడి నుంచి వచ్చాక తమ్ముడికి, చెల్లికి ప్రత్యేకంగా ట్యూషన్లు చెప్పేది.



**కొత్త మలుపు**

విజయలక్ష్మి చదువు పూర్తయ్యే సమయానికి.. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో అనేక మలుపులు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. ఆ నిర్ణయం విజయలక్ష్మి జీవితాన్నీ మలుపు తిప్పింది. కొత్త సీఎం తమ కుటుంబానికి ఆత్మీయుడు కావడంతో శుభాకాంక్షలు చెప్పడానికి హైదరాబాద్ వచ్చిందామె. నేరుగా చీఫ్ మినిస్టర్ బంగ్లాకు వెళ్లింది. ఆ సమయంలో పక్కనే ఉన్న స్టార్ ప్రొడ్యూసర్ రామానాయుడుకు 'మా ఊరమ్మాయే. మీ దగ్గర ఏదైనా పని ఉంటే తీసుకోండి. చాలా టాలెంటెడ్' అని పరిచయం చేశారు నేదురుమల్లి. తిరిగి వెళ్లేటప్పుడు తన విజిటింగ్ కార్డు ఇచ్చి.. 'ఆఫీస్‌కు వచ్చి కలవమ్మా' అని చెప్పారు రామానాయుడు. మరుసటిరోజే వెళ్లి కలిసింది. అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఉద్యోగం ఇచ్చారాయన. సినిమా పరిశ్రమ అంటేనే ఓ రంగుల లోకం. ఆ తళుకుల జగత్తును దగ్గర నుంచీ చూసిందామె. వెండితెర మేడిపండు చందమని తెలియడానికి ఎంతో సమయం పట్టలేదు. దీంతో, ఆ పరిశ్రమతో సంబంధం లేని వ్యక్తిని పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంది. అలా ప్రవీణ్ గూడపాటి ఆమె జీవితంలో ప్రవేశించారు.

**లక్ష్యం వైపుగా**

అప్పటి వరకూ తారల మధ్య తారలా వెలిగిన విజయలక్ష్మి పెండ్లి తర్వాత నాలుగు గోడలకే పరిమితమైంది. ఇల్లు, సంసారం.. ఇదే జీవితంగా మారిపోయింది. అంతలోనే అంతర్మథనమూ మొదలైంది. 'పెళ్లయితే ఇంతేనా? కలల ప్రయాణం ఆగిపోవాల్సిందేనా? నేను సాధించాల్సింది ఏమీ లేదా? ప్రతిదానికీ ఇంకొకరి మీద ఆధారపడి బతకాల్సిందేనా?' అని తనను తాను ప్రశ్నించుకుంది. ఆ ప్రశ్నలే ఆమెకు దిశానిర్దేశం చేశాయి. అప్పటికే బాబు కడుపులో ఉన్నాడు. తనకు బ్యూటీ సెలూన్ నిర్వహణలో కొంత అవగాహన ఉండేది. దీంతో సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని నిర్ణయించుకుంది. అందం అనగానే అద్దమే మనసులో మెదులుతుంది. కాబట్టే, తన సౌందర్యశాలకు 'మిర్రర్స్ సెలూన్' అని పేరు పెట్టింది. అప్పటికే ఆమెకు సినిమా పరిశ్రమతో స్నేహ సంబంధాలు ఉండటంతో.. పెద్దపెద్ద తారలంతా తరలిరావడం మొదలైంది. జాగా సరిపోలేదు. సిబ్బందీ సరిపోలేదు. దీంతో, మిర్రర్స్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని అర్థమైపోయింది. లండన్, సింగపూర్, మలేషియా చుట్టొచ్చింది. అక్కడి సౌందర్య పరిశ్రమను అధ్యయనం చేసింది. ఆ స్ఫూర్తితోనే 'మిర్రర్స్'ను భారత్‌లోనే టాప్ లగ్జరీ సెలూన్ బ్రాండ్‌గా తీర్చిదిద్దింది. ఇప్పటివరకు ఇరవై రెండు.. జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వరించాయి. 'ఫోర్బ్స్' పత్రిక ప్రభావశీలురైన మహిళల జాబితాలో విజయలక్ష్మి ప్రస్థానాన్ని ప్రస్తావించింది.




**ఎందరికో ఉపాధి**


ఇప్పటికే హైదరాబాద్‌లోని మాదాపూర్, గచ్చిబౌలి, బంజారాహిల్స్ ప్రాంతాల్లో మిర్రర్స్ లగ్జరీ సెలూన్స్ ఉన్నాయి. త్వరలోనే కోకాపేటలో కూడా ప్రారంభించనున్నారు. 'మిర్రర్స్ అకాడమీ ఆఫ్ హెయిర్ అండ్ బ్యూటీ' పేరుతో విజయలక్ష్మి ప్రారంభించిన శిక్షణ సంస్థ వేలమందికి అలంకరణ పాఠాలు బోధించింది. విదేశాల నుంచి సైతం శిక్షణ కోసం వస్తున్నారు. 'పట్టుదలతో కష్టపడితే ఎవరైనా విజయం సాధించవచ్చు. కాకపోతే ఏ దశలోనూ అలసిపోవద్దు, ఎక్కడా ఆగిపోవద్దు. గెలిచే వరకు పట్టుపట్టాలి. ఒకసారి గెలిస్తే సరిపోదు. మళ్లీమళ్లీ గెలవాల్సిందే. ఇంకా ఇంకా కష్టపడాల్సిందే. నేను అనుసరించే సూత్రం ఇదే.

మనకు సమాజం చాలా ఇచ్చింది. మనం కూడా సమాజానికి తిరిగివ్వాలి. అందుకే నా వంతుగా క్యాన్సర్ బాధితులకు సాయం చేస్తున్నా. త్వరలోనే ఒక వృద్ధాశ్రమాన్ని దత్తత తీసుకుందామని అనుకుంటున్నా. ఇదంతా నా మనసు చెప్పిందనే చేస్తున్నా. గుర్తింపు కోసమో, ప్రచారం కోసమో కాదు. నాకు ఎలాంటి ఎన్జీవోలూ లేవు. తోటివారికి సాయం అందితే చాలనుకునే వ్యక్తిత్వం నాది' అంటుంది విజయలక్ష్మి.

# గురుదక్షిణ - మాతృదక్షిణ



**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, అర్ధరాత్రి వేళ, భీతగొలిపే ఈ స్మశానంలో, తల పెట్టిన కార్యం సాధించేందుకు, దృఢ సంకల్పంతో నువ్వు చేస్తున్న ధైర్య సాహసాలు మేచ్చదగినవే. అయితే వాటితో పాటు మనిషికి లోకజ్ఞత, సమయస్ఫూర్తి, లక్ష్య శుద్ధి ఎంతో అవసరం. అవి లేనివాడు కార్యం సిద్ధించే తరుణంలో దాన్ని చేజేతులా జారవిడవడం జరుగుతుంది. ఇందుకు ఉదాహరణంగా సునందుడనే వాడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా విను" అంటూ ఇలా చెప్ప సాగాడు**



పూర్వం విరూపదేశానికి బృహస్పతి లాంటి బుద్ధిశాలి అయిన మంత్రి వుండేవాడు. మహారాజు శూరసేనుడు ప్రతి విషయానికి మంత్రి మీదనే ఆధార పడేవాడు. ఆయన పాలనలో దేశం సుభిక్షంగా వుంది. దురదృష్టవశాత్తు మహామంత్రి అకాల మరణానికి గురయ్యాడు. శూరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకుని, ఆయన సలహాలతో రాజ్య పాలన చేయ సాగాడు.కొత్త మంత్రికి రాజును మెప్పించడం బాగా తెలుసు కానీ, సలహాలివ్వడం బొత్తిగా చేత కాదు. అయినా తనకు తోచిన సలహాలిస్తూంటే రాజ్యపాలన అస్తవ్యస్తంగా సాగింది. కొందరు రాజుకీ విషయం చెబితే ఆయన అంగీకరించి, "మంత్రి సలహా తోనే రాజ్యం సుభీక్షంగా వుంది. మంత్రి అన్నవాడు తప్పుడు సలహాలివ్వలేదు. రాజ్యంలో ఇబ్బందులు వస్తే అవి తాత్కాలికం," అన్నాడు.చివరకు రాజగురువు కూడా శూరసేనుడిని, మంత్రి సలహాల గురించి హెచ్చరించాడు. రాజు నవ్వి, "గురువర్యా! తమకు దేవకార్యాల గురించి తెలిసినట్లు రాజకార్యాల గురించి తెలియదు. పాత మంత్రి సలహాలను కూడా ఆరంభంలో కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. కొత్త మంత్రి సలహాల గొప్పతనం, కొద్ది కాలంలోనే అందరూ అర్థం చేసుకుంటారు" అన్నాడు.అందుకు రాజగురువు ఏమి అనలేక పాత మంత్రి ఇంటికి వెళ్ళాడు. పాత మంత్రి భార్య ఆయనకు నమస్కరించి ఉచితాసనం చూపించింది. రాజ గురువు ఆమెను ఆశీర్వదించి, "అమ్మాయీ! మహారాజు శూరసేనుడు, నీ భర్త వల్ల బాగా ప్రభావితుడైనాడు. కానీ నీ భర్త మంత్రి స్థానాన్ని ఇప్పుడొక మూరు?డు ఆక్రమించాడు. వాడు తన తప్పుడు సలహాలతో దేశానికి హాని కలిగిస్తున్నాడు. మెచ్చుకోలు కబుర్లతో రాజుని మెప్పించి, తన స్థానం పటిష్ఠం చేసుకున్నాడు. కేవలం మంత్రి సలహాలపైనే ఆధార పడడం, ఏ రాజుకూ మంచిదికాదని శూరసేనుడు గ్రహించలేకపోతున్నాడు. ప్రస్తుతానికి మనం చేయగలిగిందేమీ లేదు. కాని నువ్వు దేశానికొక ఉపకారం చేయాలి. నీ కుమారుడు సునందుడికిప్పుడు పదేళ్ళ వయసు గదా! చండకారణ్యం లోని వితండుడి గురుకులాశ్రమానికి వాణ్ని పంపు. వితండుడు నీ కుమారుడిని విచక్షణ జ్ఞానం గల మహా మంత్రిగా తీర్చి దిద్దుతాడు. నీ కుమారుడు విద్య ముగించుకుని తిరిగి వచ్చేవరకూ, మన దేశానికి మోక్షం లేదు," అన్నాడు.పాత మంత్రి భార్య అందుకు సరేనని అలాగే చేసింది. పదేళ్ళ వయసులో సునందుడు, తల్లిని విడిచి చండకారణ్యం చేరుకున్నాడు.అక్కడ వితండుడు, వాణ్ణి చూసి విషయమడిగి తెలుసుకుని, "గురుకులానికి జ్ఞాన సముపార్జన కోసం రావాలి. మంత్రి పదవిని ఆశించి రాకూడదు. అయినా నీకింకా పదవి గురించి ఆలోచించే వయసు రాలేదు." అన్నాడు.నునందుడు వితండుడికి నమస్కరించి, "గురువర్యా! నా తండ్రి మంచి సలహాలతో మహారాజుకు సాయ పడిన మాట నిజం. ఆ విధంగా దేశానికి ఉపకారం జరిగింది. కానీ నా తండ్రి కారణంగా రాజుకు మంత్రి సలహాలన్నీ మంచి సలహాలేనన్న దురభిప్రాయం కలిగింది. అది తొలగించాల్సిన భాద్యత నాది. సమర్థుడైన మంత్రి, రాజులో విచక్షణా జ్ఞానాన్ని పెంచుతాడు తప్ప, అన్నింటికీ తనపై ఆధారపడేలా చేయడు. నా తండ్రి చేసిన తప్పును సవరించడం కోసమే నేను తమ వద్దకు వచ్చాను." అన్నాడు.వితండుడు, సునందుణి దీవించి, "నీలో గొప్ప తెజస్సుంది. నీ మాటలు వయసుకు మించిన తెలివిని సూచిస్తున్నాయి. నిన్ను సకల శాస్త్ర పారంగాతుడిని చేసి, నా తర్వాత ఈ గురుకులాన్ని నీకి అప్పగించాలనిపిస్తోంది. అయితే, నీ అభిప్రాయం కూడా న్యాయమైనదే! కానీ ఒక్క విషయం గుర్తుంచుకో! కేవలం ఉద్యోగం, పదవిని ఆశించి చదివేవాడు, జీవితంలో ఎందుకూ కొరగాకుండా పోతాడు." అన్నాడు.సునందుడు వినయంగా తలవంచి ఊరుకుని, ఆ రోజే విద్యాభ్యాసం ప్రారంభించాడు. వితండుడు వాడికి అన్నీ నేర్పుతూనే రాజరికం, మత్రంగాల గురించి కూడా వివరిస్తుండేవాడు. ఆ విధంగా మూడు సంవత్సరాలు గడిచేసరికి, వాడు తనకంటేముందు చేరినవారిని కూడా అధిగమించి గురుకులంలో ప్రథముడుగా నిలిచాడు.ఒక రోజు వితండుడు శిష్యులు అందర్నీ సమావేశ పరిచి, "మీ లో రమాకాంతుడు ఎందుకూ కోరగానివాడని గుర్తించాను. ఇన్నేళ్ళ నా శిక్షణ వాడి విషయంలో వృధా అయిందని నాకెంతో బాధగా వుంది. మీలో ఎవరైనా వాడి బాధ్యతను స్వీకరించి, వాడి మెదడులో రవ్వంత జ్ఞానాన్ని ప్రవేశించ పెట్టినా, నాకు సంతోషం. అలా చేసినవాడికి నా తదనంతరం గురుకులం అప్ప జెబుతాను." అన్నాడు.ఇది వింటూనే రమాకాంతుడు కోపంగా లేచి, "నా సాటి వారిచేత పాఠాలు చెప్పించుకునేందుకు నేనిక్కడికి రాలేదు. నలుగురి ముందూ నా గురువే నన్నిలా అవమానించాక, నాకిక్కడ పనేముంది?" అని వెళ్ళిపోయాడు.అప్పుడు వితండుడు నిట్టూర్చి, "రమాకాంతుడికి మంత్రి కావాలన్న కొరిక బలంగా వుంది. అందువల్ల ఏ విద్య అబ్బలేదు." అన్నాడు.మరొక రెండు సంవత్సరాలకు సునందుడి విద్యాభ్యాసం పూర్తయ్యింది. వాడు వితండుడిని గురుదక్షిణగా ఏమి కావాలని అడిగాడు."నువ్వు నా గురుకులాన్ని నడుపుతానంటే అదే నాకు గురుదక్షిణ!" అన్నాడు వితండుడు."గురువర్యా! గురువుకంటే ప్రథమ స్థానం తల్లిదని సర్వ శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. మాతృదక్షిణను కాదని గురుదక్షిణ ఇమ్మని తమరాదేసిస్తే, అలాగే చేస్తాను!" అన్నాడు సునందుడు."పదిహేనేళ్ళ వయసుకే ఇంతవాడివయ్యావు. నీ జ్ఞానం ఒక రాజ భావనానికీ, నీ తెలివి ఒక రాజుకు పరిమితం కావడం ఇష్టం లేక అలా అన్నాను. నీ మనసుకు తోచిన పని ఏది చేస్తే, అదే నా గురు దక్షిణ. వెళ్లిరా నాయనా!" అన్నాడు.ునందుడు విరూపదేశారిగ వెళ్ళాడు. సూరసేనుడు ఇప్పుడు రాజ్యమేలడం లేదని, ఆయన అనారోగ్యంతో మంచం పట్టడం వల్ల మూడు సంవత్సరాల నించి ఆయన కుమారుడు వీరసేనుడు రాజ్యమేలుతున్నాడని తెలుసుకున్నాడు.వీరసేనుడు గొప్ప అహంకారి. అన్నీ తనకే తెలుసనుకుంటాడు. తనకు సలహాలివ్వడానికి కాక, తను చెప్పింది అవుననడానికి మంత్రి కావాలి అతడికి! తన తండ్రి సూరసేనుడిని మెప్పించిన మంత్రి అనర్హుడని అంతా అనడం వల్ల, కొత్త మంత్రి కోసం ప్రకటన చేశాడు.సునందుడు ఇల్లు చేరగానే తల్లి ఈ విషయాలన్నీ చెప్పి, "నువ్వు సరైన సమయానికి వచ్చావు. రేపే వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకోబోతున్నాడు. నువ్వాయనకు మంత్రివై, తండ్రిని మించిన తనయుడనిపించుకోవాలి." అన్నది.దురదృష్టం కొద్ది ఆ రాత్రే సునందుడికి వొళ్ళు తెలియని జ్వరం వచ్చింది. అప్పుడు రాజగురువు వచ్చి వాణ్ణి కలుసుకుని, "నాయనా! కొత్త మంత్రి ఎన్నిక అయిపోయింది. నీవు వచ్చినట్లు నాకు ఆలస్యంగా తెలిసింది. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. నాతొ వస్తే రాజుకు నిన్ను పరిచయం చేస్తాను. నేను చెబితే ఇద్దరు మంత్రులను తీసుకునేందుకు రాజు వెనకాడడు. ప్రస్తుత పరిస్థితిలో దేశానికి నీ అవసరం ఎంతైనా వుంది." అన్నాడు.సునందుడు అందుకు అంగీకరించినా, ముందుగా కొత్త మంత్రిని కలుసుకుని మాట్లాడాలన్నాడు. రాజగురువు వాణ్ణి కొత్త మంత్రి వద్దకు తీసుకు వెళ్ళాడు. వితండుడు ఎందుకూ పనికి రానివాడని తీర్మానించిన రమాకాంతుడక్కడ వాడికి కొత్త మంత్రి వేషంలో దర్శనమిచ్చాడు.ఇద్దరూ పరస్పరం కుశల ప్రశ్నలు వేసుకున్నాక, రాజగురువు రామాకంతుడికి తన మనసులోని మాట చెప్పాడు. అందుకు రమాకాంతుడు ఎంతో సంతోషించి, "మనమిద్దరం కలిసి మంత్రులుగా ఒకే రాజు వద్ద పనిజేయడం, నా అదృష్టంగా భావిస్తాను." అన్నాడు. సునందుడు మాత్రం రామాకాంతుడి భుజం తట్టి, "నేను నిన్ను అభినందించాలని వచ్చాను. గురువుగారు గురుకులం బాధ్యతా తీసుకుంటే, అదే నా గురుదక్షిణ అన్నారు. ఆయన మాట కాదనలేను. నేనిప్పుడు చండకారణ్యానికి వెళుతున్నాను." అని ఇంటికిపోయి, తల్లిని వెంటబెట్టుకుని చండకారణ్యం లోని గురుకులానికి బయలుదేరాడు.భేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, గురుదక్షిణకంటే, మాతృదక్షిణ ముఖ్యమని రాజ్యానికి తిరిగి వచ్చి మంత్రి కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకునే రోజునే తనకు జ్వరం వచ్చి ఇల్లు కదలలేకపోవడం దైవ సంకల్పం అనుకున్నాడా? అలా కాక, రామాకాంతుడి వంటి పనికిమాలిన వాడితో కలిసి పని చేయడం అవమానంగా భావించాడా? అన్నిటినీ మించి, అలాంటి అసమర్థుడు మంత్రిగా ఉన్నప్పుడే రాజుకు తనబోటివాడి అవసరం అతిముఖ్యమని ఎందుకు గ్రహించలేక పోయాడు? వితండుడి వంటి ఉద్దండ పండితుడి వద్ద శిక్షణ పొందినా సునందుడిలో లోకజ్ఞానం, సమయ స్ఫూర్తి, లక్ష్యశుద్ధీ లోపించడానికి కారణం ఏమిటి? ఈ సందేహాలకు సమాధానం తెలిసికూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది." అన్నాడు.దానికి విక్రమార్కుడు, "తన విద్యా, తెలివితేటలూ ఒక రాజుకు పరిమితం చేయకుండా, ఎందరికో ఉపయోగపడేలా చేయమని గురువు చెప్పినా వినకుండా, సునందుడు ఇంటికి తిరిగి వచ్చాడు.

అందుకు కారణం వాడికి తల్లీ, రాజగురువుల పట్ల గల భక్తీ గౌరవాలు. అయితే, కొత్త రాజు వీరసేనుడు మంత్రిని ఎన్నుకున్న తీరు వాడిని ఆశ్చర్య పరచాడమేగాక, ఆలోచించేలా చేసింది.

వీరసేనుడు ఆహంకారే కావచ్చు, కాని తెలివైనవాడు. ఆయన తెలివితక్కువ వాడైతే, మంత్రి తెలివైనవాడైనా తెలివి వృధా. సునందుడు తెలివైనవాడు కాబట్టి తన సలహాలతో రాజుకు సాయపడగలడు. అయితే రాజు తన తెలివి అంటా వెచ్చించి రామాకాంతుడిని మంత్రిగా ఎన్నుకున్నాడు. ఒక తెలివైనవాడు రామాకాంతుడి లాంటి వాణ్ణి మంత్రిగా ఎన్నుకున్నాడాంటే అర్థమేమిటి? ఆయన దృష్టిలో మంత్రి పదవికి ఏమాత్రమూ విలువు లేదన్న మాట. అది కేవలం అలంకారప్రాయం మాత్రమే. అలాంటి మంత్రి పదవికోసం, సునందుడు తన విద్యావిజ్ఞానాలను వృధా చేసుకుంటే, అది మాతృ దక్షిణ అనిపించుకోదు. అందుకే వాటిని గురుదక్షిణ గా ఇచ్చి, గురుకులాన్ని సమర్థవంతంగా నడిపి, తన జీవితాన్ని సార్థకం చేసుకుందామని అనుకున్నాడు.


## ఉల్లిపాయల పండుగ!



రకరకాల ఉత్సవాల గురించి విని ఉంటారు. ఎన్నో పండుగలు జరుపుకొని ఉంటారు. కానీ స్విట్జర్లాండ్‌లో జరిగే ఒక ఉత్సవం మాత్రం చాలా భిన్నమైంది. ఎందుకంటే ఈ ఉత్సవంలో ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శిస్తారు.

ఏటా స్విట్జర్లాండ్‌లో ఆనియన్ ఫెస్టివల్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఉల్లిపాయలను పోలిన దుస్తులు ధరిస్తారు. ఆట పాటలతో సందడిగా గడుపుతారు. ఉత్సవంలో ఎటుచూసినా రకరకాల రూపాల్లో అలంకరించిన ఉల్లిపాయలే కనిపిస్తాయి. వ్యాపారులు, రైతులు ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శనకు పెడతారు. ఈ ఫెస్టివల్‌ను చూడడానికి దేశవిదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. రకరకాలుగా అలంకరించిన ఉల్లిపాయలను కొనుగోలు చేయడానికి సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. ఇక ఫెస్టివల్‌లో ఉల్లిపాయలతో చేసిన రకరకాల వంటలు నోరూరిస్తాయి.

## చెక్కుచెదరని టవర్!



వందేళ్ల క్రితం నిర్మించిన పద్నాలుగు అంతస్థుల టవర్ ఇప్పటికీ చెక్కు చెదరలేదు. లండన్‌లోని స్వే అనే గ్రామంలో ఉన్న ఈ టవర్ నిర్మాణం వెనకఅనేక విశేషాలున్నాయి.ఆండ్రూ థామస్ అనే వ్యక్తి ఈ టవర్ నిర్మించాడు. 1879లో మొదలెట్టి 1985లో పూర్తిచేశారు. ఈ కట్టడానికి 40 మంది కూలీలు ఆరేళ్లపాటు శ్రమించారు. ఈ టవర్ 216 అడుగుల ఎత్తు, 18 అడుగుల వ్యాసార్థంతో ఉంటుంది. ఈ టవర్ ప్రత్యేకత ఏమిటంటే దీని నిర్మాణంలో స్టీల్ ఉపయోగించలేదు. స్టీల్ వాడకుండా నిర్మించిన అతి ఎత్తైన నిర్మాణంగా ఈ టవర్ గుర్తింపు పొందింది. నిర్మాణం పూర్తయ్యాక చాలా ఏళ్ల వరకు నిరుపయోగంగానే ఉంది. 45 ఏళ్ల క్రితం దీన్ని నివాస గృహంగా మార్చారు. టవర్ పై భాగం విశాలంగా ఉంటుంది. వస్తువులన్నీ అమర్చుకోవడానికి కావలసినంత స్థలం ఉంటుంది.

## కాగితం పువ్వు




కావలసిన వస్తువులు:

రంగు కాగితాలు
స్ట్రా
పెన్సిల్
కత్తెర
జిగురు
టేప్

**తయారుచేయు విధానం:**

తెల్లకాగితంపై పువ్వు రేకులను గీయండి. తరువాత ఆ గీతల వెంబడి కత్తిరించండి. ఫ ఇప్పుడు మొదటి రేకును చివరి రేకును జిగురుతో అతికించండి. ఫ ఈ పువ్వును స్ట్రాకి ఒక చివర టేప్‌తో అతికించండి. పసుపు రంగు కాగితాన్ని స్ట్రాపై అతికించండి. ఆకుపచ్చరంగు కాగితంతో కొన్ని ఆకులను తయారు చేసుకోండి. ఈ ఆకులను స్ట్రాకి రెండు వైపులా అతికిస్తే కాగితం పువ్వు రెడీ!

## పట్టు తప్పితే... గల్లంతే!



మీరు చెట్లు ఎక్కగలరేమో కానీ ఈ మెట్లు ఎక్కలేరు. ఎందుకో తెలుసా? ఈ మెట్లు ఎక్కాలంటే బోలెడంత గుండె ధైర్యం కావాలి. పొరపాటున కాలు జారితే గల్లంతవ్వడం ఖాయం. వీటిని 'హైకూ మెట్లు' అని పిలుస్తారు. ఇంతకీ ఇవి ఎక్కడున్నాయో తెలుసా?అమెరికా హవాయి ద్వీపాల్లో ఒకటైన ఒహాహు ద్వీపంలో ఈ మెట్లు ఉన్నాయి. వీటిని 1942లో అమెరికా నౌకాదళం నిర్మించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న తమ నౌకలకు రేడియో సంకేతాలు అందించడానికి ఎత్తైన ప్రదేశంలో యాంటెన్నా నిర్మించాలని నౌకాదళం భావించింది.

అందుకోసం ఈ కొండ ప్రాంతాన్ని ఎంచుకుంది. కొండపైకి చేరుకోవడానికి మెట్లు ఏర్పాటు చేసింది. మొత్తం 3922 మెట్లు ఉన్నాయి. కొన్ని చోట్ల మెట్లు కొండపైకి నిట్టనిలువుగా ఉంటాయి. ప్రకృతి ప్రేమికులు, సాహసాలను ఇష్టపడే వారు ఈ మెట్లు ఎక్కి కొండపైకి చేరుకునేందుకు ఉత్సాహం చూపుతుంటారు. కొండపై నుంచి చూస్తే ప్రకృతి సౌందర్యం ఆకట్టుకుంటుంది. ఐఅయితే ఇక్కడ ప్రమాదాలు జరగడంతో సాధారణ ప్రజలు ఈ మెట్లు ఎక్కకుండా నిషేధం విధించారు.

ప్రజా చైతన్యమే.. లక్ష్యం తెలుగు దినపత్రిక

మంగళవారం 19 ఆగష్టు 2025

# ఒంటి చేత్తో దేశాలను పాలిస్తున్న మహిళా నాయకులు వీళ్లే..!

తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి. %పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.

**తాయ్ ఇంగ్ వెన్**

తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%ౌా% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.

**ఎలిజబెత్ బోన్**

ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది ఎలిజబెత్.

**జార్జియా మెలోని**

2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోని. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. 2022లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే!

**ఆనా బ్రన్‌బిక్**

ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు. ఇదీ సెర్బియా పరిస్థితి. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దేశం తన సరిహద్దుల్లోని కొసావా, బోస్నియా సమస్యలతో నలిగిపోతున్నది. వాటికి తోడు అటు అమెరికా, ఇటు రష్యా.. ఈ రెండూ కూడా సెర్బియా తమకే మద్దతు ఇవ్వాలని ఆశిస్తుంటాయి. ఇక కొవిడ్ ఓ కొత్త తలపోటు. ఈ నేపథ్యంలో తొలి మహిళా ప్రధానిగా గెలిచారు ఆనా.



అంతేకాదు! స్వలింగ సంపర్కురాలిగా ప్రకటించుకొన్న అతికొద్ది మంది నాయకులలో తనూ ఒకరు. 2017లో పదవిని చేపట్టిన ఆనా ఎన్నో సంక్షోభాల నుంచి దేశాన్ని గట్టెక్కించారు. పార్టీ చేతిలో కీలుబొమ్మ అని ఎగతాళి చేసినా.. వ్యక్తిగతంగా, పాలనాపరంగా లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

**సాహ్లె వర్క్ జూడ్**

ఆఫ్రికా.. ఆదిమ మానవుడి పుట్టిల్లు అని చెబుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో నిలదొక్కుకోలేకపోయింది. అణచివేత, బానిసత్వంతో చీకటి ఖండంగా మారింది. పేదరికం, నిరక్షరాస్యత లాంటి సమస్యలు ఎలాగూ ఉన్నాయి. వాటికి తోడు అనేక అంతర్గత అలజడులు ఆఫ్రికా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి. అలాంటి ఓ గడ్డ.. ఇథియోపియా. ఆ దేశ అధ్యక్షురాలు వర్క్ జూడ్. 35 ఏళ్ల క్రితం రాయబారిగా మొదలైన ఆమె రాజకీయ ప్రయాణం, 2018లో ఆ దేశ తొలి మహిళా అధ్యక్షురాలి స్థాయికి చేరుకుంది. నిర్ణయాల విషయంలో ఎంత కఠినంగా ఉంటుందో, మానవతలో అంత ఉదారంగా వ్యవహరిస్తుందని సాహ్లెకు పేరు. వేల మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టడమే ఇందుకు ఉదాహరణ. 'మహిళల గురించి నేను మరీ ఎక్కువగా మాట్లాడుతున్నా అనుకుంటున్నారేమో ఇది ఆరంభం మాత్రమే' అంటూ తన ఆశయాన్ని స్పష్టం చేస్తారు వర్క్ జూడ్.


**ఆరంభమే..**

.. వీళ్లు మాత్రమే కాదు. ఐస్‌లాండ్, డెన్మార్క్, జార్జియా, స్లొవేకియా, గ్రీస్, టాంజానియా, హంగేరీ లాంటి దేశాలకూ మహిళలే సారథ్యం వహిస్తున్నారు. పాలనలో ఎవరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు. పౌరులను కన్నబిడ్డల్లా తీర్చిదిద్దగలమని, దేశాన్ని ఇంటిలా చక్కదిద్దగలమని చేతల్లో చాటుతున్నారు ఈ నారీ నేతలు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఈ నమ్మకానికి కొనసాగింపు.

# మూగ బంధం







రోడ్డుమీద ఏ ప్రమాదమో జరిగి, తోటి మనుషులకు రక్తమోడుతున్నా తమదారిన తాము వెళ్లే రోజులివి. ఇక, జంతువులకు దిక్కెవరు? మహ్మద్ సుమ మాత్రం.. ఎక్కడ ఏ మూగ జీవికి ఇబ్బంది కలిగినా వెంటనే బయల్దేరి వచ్చేస్తారు. ఎక్కడ ఏ వన్యప్రాణిని అంగడి సరుకులా విక్రయిస్తున్నారని సమాచారం అందినా.. క్షణాల్లో వాలిపోతారు. నోరులేని జీవాలకు బాసటగా నిలుస్తారు. అధికారుల సహకారంతో అక్రమారుల ఆట కట్టిస్తారు.

మహబూబాబాద్‌లోని జగన్ కాలనీ సుమ చిరునామా. కన్నవారు మహ్మద్ సుభాని, సలీమ. ఇద్దరూ సమాజ సేవకులే. 'సృష్టిలోని ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా జీవించే హకు ఉందని, వాటి స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒకరిదని నా తల్లిదండ్రులు తరచూ చెప్పేవారు. ఆ మాటలే నన్ను ఇటువైపు నడిపించాయి' అంటారామె. దిక్కులేని పిల్లికూనలు, గాలిపటం మాంజా తగిలి రెకలు విరిగిన రామ చిలుకలు, కుకల బారినపడిన గుడ్ల గూబలు, విద్యుదాఘాతానికి గురైన పావురాలు, రోడ్డు ప్రమాదంలో నడుము విరిగిన ఆవులు.. ఇలా ప్రమాదంలో ఉన్న ప్రతి జీవీ ఆమెకు ఆత్మబంధువే. పశు వైద్యుల సాయంతో చికిత్స అందించడంతో పాటు అవి పూర్తిగా కోలుకునే వరకూ ఆశ్రయం ఇస్తారు.

వన్యప్రాణుల విక్రయాలను నిలువరించి అక్రమారులను అటవీశాఖ అధికారులకు అప్పజెప్పిన సందర్భాలూ అనేకం. విదేశీ వలస పక్షులను, జల్మా జాతి పక్షులను, నక్షత్ర తాబేళ్లను కాపాడి వరంగల్ నగరంలోని వన విజ్ఞాన కేంద్రానికి తరలించిన ఘటనలూ ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సంచార పశు వైద్యశాల(1962) గురించీ విస్తృతంగా ప్రచారం చేస్తారు సుమ. ఆ చొరవలో భాగంగా మండల పరిధిలోని 21 గ్రామాలలో పాదయాత్ర చేపట్టారు. సుమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడు ఘనంగా సన్మానించింది.

# హిందీ చందనం!

పిల్లల కోసం పెద్దలు కథలు రాయడం ఎంత కష్టమో. పిల్లల కోసం పెద్దలు ఆ కథలు చదవడం కూడా అంతే కష్టం. అయితే, ఇష్టం ఉంటే ఏదీ కష్టం కాదని అంటున్నారు గజ్వేల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని డాక్టర్ సిరిసిల్ల చందన. పిల్లల పాఠాల కోసం కథలు చదువుతూ.. చివరికి ఆ కథలపైనే పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారామె. హిందీ బాలసాహిత్యంపై తెలంగాణలో జరిగిన తొలి పరిశోధన ఇది. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్న మాటను నిజం చేసిన చందన కథ ఇది..చిన్నప్పటి నుంచీ సాహిత్యం అంటే ఇష్టం. హిందీ కథల పుస్తకాలు, కామిక్స్ బాగా చదివేదాన్ని. నాన్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో వారెంట్ ఆఫీసర్‌గా పని చేసేవారు. తరచూ ట్రాన్స్‌ఫర్స్ ఉండేవి. బదిలీ ఉత్తర్వులు వచ్చిన ప్రతిసారీ ఊళ్లు మారేవాళ్లం. ఎంత దూరంలో ఉన్నా సరే.. తరచూ మా సొంతూరు సిరిసిల్లకు వచ్చేవాళ్లం. దీంతో రైలు ప్రయాణాలు ఎక్కువగా ఉండేవి. అదీ రెండుమూడు రోజుల సుదీర్ఘ యాత్రలే. రైల్వే స్టేషన్‌కు వెళ్లగానే నాన్న మమ్మల్ని బుక్ స్టాల్‌కు తీసుకుపోయేవారు. నాకు, అన్నయ్యకు, తమ్ముడికి ఇష్టమైన కామిక్ బుక్స్ కొనిచ్చేవారు. అలా మా రైలు ప్రయాణం.. చందమామ, విక్రమ్ బేతాళ్, సూపర్ మ్యాన్ సిరీస్, సరిత, ఫెమినా తదితర పత్రికలతో హుషారుగా సాగిపోయేది.

**హిందీ ప్రేమ..**

బెంగళూరులోని కేంద్రీయ విద్యాలయలో చదువుతున్నప్పుడు హిందీ టీచర్ ప్రేమా సింగ్‌తో మంచి అనుబంధం ఉండేది. ఆమె పాఠం చెప్పే విధానం బాగా నచ్చేది. పద్యాలను, శ్లోకాలను చక్కగా విశ్లేషించేవారు. ఆ స్ఫూర్తితో ప్రాచీన కావ్యాలు, ప్రేమ్‌చంద్ నవలలు, కథలు చదివాను. హిందీ భాష, సాహిత్యం మీద అభిమానం పెంచుకున్నాను. ఆ ప్రేమ



కాలేజి రోజుల్లో ఇంకా పెరిగింది. బీఏలో హిందీ లిటరేచర్ తీసుకున్నాను. చాలా మంది హిందీలో పాస్ మార్కులు వస్తే చాలనే ధోరణితో ఉంటారు. దీంతో హిందీ టీచర్‌కు ప్రాధాన్యం తగ్గింది. హైస్కూల్‌లో అయిదేళ్లు చదివినా హిందీలో మాట్లాడలేరు. దీనికి మన విద్యా విధానంలోని లోపాలే కారణం. టీచర్లు ఎంతసేపూ భాషను సాహిత్యంతో జోడించి చెబుతున్నారు. ఇంతకు మించి వాళ్లకు అదనపు మెటీరియల్ దొరకట్లేదు. అందువల్లే పిల్లలకు హిందీ నేర్పలేకపోతున్నారు. విద్యార్థులూ నేర్చుకోలేకపోతున్నారు. అందుకు భిన్నంగా మా తరగతి గదిలో కొన్ని ప్రయోగాలు చేశాను. రోజూ పాఠం అయిపోయాక విద్యార్థులతో హిందీలో మాట్లాడిస్తాను. వచ్చినా రాకున్నా కచ్చితంగా మాట్లాడాలి. అలా అయితేనే భాష వస్తుందని వాళ్లను ప్రోత్సహిస్తాను. 'సాటర్‌డే.. ఫన్‌డే' పేరుతో పిల్లలతో చిన్న చిన్న నాటికలు వాటిలోని సంభాషణలు వాళ్ల భాషా సామర్థ్యాన్ని పెంచుతాయి. విద్యార్థులతో నీతికథలు చెప్పిస్తాను. మధ్యలో ఏవైనా తెలుగు పదాలు వాడితే హిందీ పదాలు గుర్తు చేస్తాను. పుట్టిన రోజున చాక్లెట్లు కాకుండా పిల్లల కథల పుస్తకాలు తెమ్మని చెప్తాను. తరగతి గదిలో ఒక దండెం కట్టి, ఆ పుస్తకాలను వేలాడదీస్తాను. పిల్లలు తమకు ఇష్టమైన పుస్తకాన్ని తీసుకుని చదువుకోవచ్చు. నేను పిల్లలకే కాదు టీచర్లకూ పాఠాలు చెప్పాను. ఎన్‌సీఈఆర్‌టీ నేషనల్ రిసోర్స్ పర్సన్‌గా హిందీ టీచర్లకు వీడియో, ఆడియో ఎడిటింగ్, పవర్‌పాయింట్ ట్కస్లెడ్ ప్రజెంటేషన్, డిజిటల్ కంటెంట్ రూపకల్పన గురించి నేర్పించాను. ఎస్‌సీఈఆర్‌టీకి కూడా హిందీ రిసోర్స్ పర్సన్‌గా ఉన్నాను. టీ శాట్ కోసం 25 హిందీ పాఠాలు (డిజిటల్) రూపొందించాను.

**పిల్లల్లా చదివా..**

మధ్యలో ఆగిపోయిన చదువును కొనసాగిస్తూ.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ (హిందీ), ఎంఫిల్ పూర్తిచేసి 2018లో పీహెచ్‌డీలో చేరాను. ఆ సమయంలో నేను ఓ విద్యార్థిగా మారిపోయాను. కె. శ్యాంసుందర్ గారు నాకు గైడ్. హిందీ బాలసాహిత్యానికి సంబంధించిన తెలంగాణలో ఏ పరిశోధనా జరగలేదు. నాదే మొదటి ప్రయత్నం. నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బీటీ) ప్రచురించిన హిందీ బాలసాహిత్యం గురించి నేను పరిశోధన చేశాను. ఇందులో ఎన్‌బీటీ హిందీ బాలసాహిత్య వర్గీకరణ, వివిధ దశలను విశ్లేషించడంతోపాటు పిల్లల ఆలోచనల్లో, సృజనాత్మకతలో వచ్చిన మార్పుల్ని కూడా చర్చించాను.

# అక్షర అర్చన!



శిథిల స్థితిలో నిర్మాణాలు.తాగునీరు లేని తరగతి గదులు. విరిగిన బెంచీలు. ముక్కలైపోయిన కుర్చీలు. పిడికెడు మంది విద్యార్థులు. ఇదంతా ఆమె బాధ్యత తీసుకోవడానికి ముందు మాట. అర్చన నోగూరి ప్రధానోపాధ్యాయురాలి హోదాలో కాలుపెట్టగానే పరిస్థితుల్లో మార్పు వచ్చింది. కొద్దికాలంలోనే అత్యుత్తమ పాఠశాల స్థాయికి చేరింది ఆ సర్కారు బడి. ఆ చొరవకు గుర్తింపుగానే ఆమె జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.'పాఠశాల సమాజానికి దూరంగా ఉండొద్దు. సమాజంలో ఓ భాగం కావాలి. అంతెందుకు? ప్రభుత్వ పాఠశాలల కోసం సర్కారు చాలా చేస్తున్నది. ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నది. మధ్యాహ్న భోజనంలో పోషకాహారం అందిస్తున్నది. యూనిఫామ్ సమకూరుస్తున్నది. టీచర్లు కూడా ఎంతోకొంత చేయగలిగితేనే పిల్లలు అన్ని రకాలుగా ఎదుగుతారు'.. ఇప్పుడే కాదు. విద్యార్థి దశ నుంచీ బోధన రంగం మీద నా నిశ్చితాభిప్రాయం ఇది. ఇరవై మూడేండ్ల క్రితం.. నా కల నిజమైంది. ఏరికోరి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నాను. చాలా పాఠశాలల్లో పనిచేశాను. పదేండ్ల క్రితం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బెన పల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా వచ్చాను. రెండు వేల జనాభా ఉన్న పెద్ద గ్రామం అది. కానీ, పాఠశాలలో 30 మంది విద్యార్థులే ఉన్నారు. దాదాపు మూతపడే స్థితిలో ఉంది. ఒక బడి తలుపులు మూసుకుంటే.. వందల జీవితాలు చీకటి పాలవుతాయి. ఏ విద్యాలయానికీ ఆ దుస్థితి రాకూడదు. ఎలాగైనా మా పాఠశాలను బతికించుకోవాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ ఇంగ్లిష్ మీడియం లేకపోవడంతో చాలామంది తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపేవారు. ఇంటింటికీ తిరిగి కన్నవారితో మాట్లాడాను. టీచర్లు లేరు, తాగునీటి వసతి లేదు, కనీసం ఇంగ్లిష్ మీడియం ఉన్నా పంపేవాళ్లం.. ఇలా రకరకాల కారణాలు చెప్పారు. గ్రామసభ నిర్వహించి అందరి సహకారం కోరాను. సానుకూల స్పందన వచ్చింది. ఆ భరోసాతో బడి సమీపంలోని ఎస్సీ కాలనీలో ప్రతి కుటుంబాన్నీ కలిశాను. ఆర్థిక భారంతో పిల్లలను చదివించలేకపోతున్న తల్లిదండ్రులతో మాట్లాడి 25 మంది పిల్లల్ని చేర్చుకున్నాను.

**పట్టుదలతో మెప్పించి..**

రోజూ అందరికంటే ముందు నేనే బడికి వెళ్లేదాన్ని. లెక్కలు రాని పిల్లలకు లెక్కలు నేర్పేదాన్ని. తెలుగులో వెనుకబడినవారికి చదవడం, రాయడం అలవాటు చేయించాను. ఆ ఏడాది విద్యార్థుల్లో వచ్చిన మార్పును అంతా గమనించారు. దీంతో రెండో ఏడాది 90 మంది పిల్లలు వచ్చారు. ఆ తర్వాత, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో మా పాఠశాల పూర్తిస్థాయి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌గా మారింది. దీంతో పక్కనున్న ఎల్లారం గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పాతిక మందిని చేర్పించారు. వాళ్లను చూసి ముత్యంపేట, చింతపల్లి, దండేపల్లి, వెంకటాపూర్ నుంచీ పిల్లలు వచ్చారు. అయితే, విద్యార్థుల సంఖ్య పెరిగాక కూడా తాగునీటి వసతి ఉండేది కాదు. తరగతి గదులూ అంతంతమాత్రమే. సర్పంచ్ చొరవ తీసుకుని.. పాడైపోయిన రెండు గదులను బాగు చేయించారు.

అప్పటి ఎమ్మెల్సీ రూ.1.10 లక్షలతో బోరు వేయించారు. మోటారు పెట్టించారు. ఆ తర్వాత రెబ్బనపల్లికి చెందిన రాజేంద్రప్రసాద్ అనే ప్రవాస పూర్వ విద్యార్థి బెంచీలు, వాటర్ ప్యూరిఫయర్ సమకూర్చారు. ఇవన్నీ చూసి.. హైదరాబాద్ నుంచి ఓ ఫౌండేషన్ డిజిటల్ ఎడ్యుకేషన్ పెట్టండి మేము మద్దతు ఇస్తామని ముందుకొచ్చింది. ఆరు కంప్యూటర్లు అందించింది. వాటితో ఒక ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నాం. పిల్లలకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పేందుకు ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించి.. నా సొంత డబ్బుతో నెలకు రూ.3 వేల జీతం ఇస్తున్నాను. అలా పిల్లల సంఖ్య 190కి పెరిగింది. విద్యార్థులకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో.. దాతల సహకారంతో ఇద్దరు ప్రైవేటు టీచర్లను పెట్టుకున్నాం. అయినా మరో ఇద్దరు అవసరం అయ్యారు. సొంత



నిధులతో వాళ్లనూ నియమించాను. మొత్తం ఆరుగురు టీచర్లు రావడంతో ఒక్కసారిగా అంతా మారిపోయింది. కరాటే ఇన్‌స్ట్రక్టర్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరమనే ఉద్దేశంతో ప్రత్యేక కరాటే తరగతులు నిర్వహిస్తున్నాం.

**ప్రపంచంతో పరిచయం..**

ప్రతి క్లాస్ రూమ్‌కు ఒక రీడింగ్ కార్నర్ (లైబ్రరీ) ఏర్పాటు చేశాం. అక్కడ 100 నుంచి 150 పుస్తకాలు ఉంటాయి. ఖాళీ సమయంలో వాటిని చదువుకోవచ్చు. చదవగానే సరిపోదు, మరునాడు సమీక్ష రాసుకొని రావాలనే నియమం పెట్టాం. దీనివల్ల వ్యక్తీకరణ మెరుగుపడుతుంది. ఎంతో మెరుగుపడింది కూడా. మా పిల్లలు చిన్నచిన్న కథలు రాస్తున్నారు. వాటన్నిటినీ ఓ పుస్తకంగా తీసుకొచ్చే ఆలోచన ఉంది. విద్యార్థులను తరచూ బయటికి తీసుకు వెళ్తాను. రైతులతో, గొర్రెల కాపరులతో, పంచాయతీ సిబ్బందితో.. ఇలా రకరకాల వ్యక్తులతో మాట్లాడిస్తాను. పర్యావరణ పరిరక్షణపైనా అవగాహన కల్పిస్తున్నా. ఇటీవల మట్టి వినాయకులను తయారు చేసి పంపిణీ చేశారు మా విద్యార్థులు. రెసిడెన్షియల్ స్కూల్‌లో, మోడల్ స్కూల్‌లో గణనీయమైన సీట్లు సాధిస్తున్నారు మా వాళ్లు. ఒకరికి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం లభించింది. మా తాత నోగూరి పురుషోత్తం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. మనసున్న మనిషి. ఎన్నో జీవితాను తీర్చిదిద్దారు. ఆయన స్ఫూర్తితోనే నేను ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నా. ఉద్యోగంలో చేరాక డిగ్రీ, నాలుగు పీజీలు చేశాను. పీహెచ్‌డీ చేస్తున్నాను. ఇటీవల అందుకున్న జాతీయ అవార్డును సమష్టి కృషి ఫలితంగా భావిస్తాను. బడిని బాగు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

